ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 15, మే 2026 16 పేజీలు



# పుష్కరాలకు భద్రాచలం రెడీ..!



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలంలో వచ్చే ఏడాది జూలైలో జరిగే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం వసతి గృహంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పుష్కరాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.

- సర్వాంగ సుందరంగా మారనున్న భద్రాద్రి
- పుష్కరాలపై తుమ్మల స్పెషల్ ఫోకస్
- చెత్త వేస్తే ఫైన్.. క్లీన్ భద్రాచలం ప్లాన్
- రూ.350 కోట్లతో భద్రాద్రి అభివృద్ధి
- భద్రాద్రి రామయ్యను దర్శించిన మంత్రి తుమ్మల
- పుష్కరాల నాటికి పనులు పూర్తి లక్ష్యం

## దేశ విదేశాల భక్తులకు సకల సదుపాయాలు







వివరాలు 2లో..



## చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు



పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి..

2వ పేజీలో..


- ధాన్యం కొనుగోళ్ల కోసం 22 వేల కోట్లు కేటాయింపు
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- లారీలు, డీసీఎంలను ధాన్యం రవాణా కోసం వినియోగం
- ఖమ్మం ఐడీఓసీలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబ శివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 8,575 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 140 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు చెప్పారు. ఇందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు..
- రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!
- పదేళ్లు రైతులను గోసపెట్టి.. ఇప్పుడు సొల్లు పురాణమా?
- నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు..
- పాలేరు నియోజకవర్గంలో ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి



ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :

పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నుంచి.. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం వరకు ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.



2వ పేజీలో..

# పుష్కరాలకు భద్రాచలం గ్రాండ్ రెడీ..!

## మొదటి పేజీ తరువాయి..

**'సర్వాంగ సుందర భద్రాచలం' లక్ష్యం.. ప్రతి వార్డు ముస్తాబు చేయాలి**

గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం పట్టణం పూర్తిగా కొత్త రూపు సంతరించు కోవాల ని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాలపై అధి కారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిం చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

**చెత్త వేస్తే జరిమానా.. పుష్కరాలకు క్లీన్ భద్రాచలం ప్లాన్**

పారిశుద్య నిర్వహణపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని సూచించారు. చెత్తతో ఎరువుల తయారీతో పాటు గ్యాస్ ఉత్పత్తి చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**పుష్కరాల పనులపై**

ఐటీడీఏ-ఇరిగేషన్-టూరిజం శాఖలతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ఐటీడీఏ, దేవాదాయ, ఆర్అండ్బి, ఇరిగేషన్, ఫారెస్ట్, టూరిజం శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. త్వరలోనే అన్ని శాఖల అధికారులతో మరో ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

**వరద ముప్పుపై అప్రమత్తం..**

షట్టర్ల రిపేర్లు, జనరేటర్లు సిద్ధంగోదావరి వరదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ముంపు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బ్యారేజీల షట్టర్ల మరమ్మతులు వెంట నే పూర్తి చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే జనరేటర్లు అందు బాటులో ఉంచాలని సూచించారు. పుష్కరాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

**భద్రాద్రి దర్శించిన తుమ్మల..**

పూర్ణకుంభంతో ఘన స్వాగతంమంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంను దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారు, ఆంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**'భద్రాద్రి అంటే ప్రతి ఇంటి రాముడు'..**

తుమ్మల భావోద్వేగ వ్యాఖ్యలుభద్రాచలం కేవలం దక్షిణ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని మంత్రి తుమ్మల అన్నారు. "ప్రతి ఇంట్లో కళ్యాణం చేసుకునే కలియుగ రాముడు భద్రాద్రి రాముడు" అని వ్యాఖ్యానించారు. 1986లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భద్రాద్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.రూ.350 కోట్లతో భద్రాద్రి మహా అభివృద్ధి.. పుష్కరాల నాటికి పనులు పూర్తి లక్ష్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం దేవస్థానం పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. సుమారు రూ.350 కోట్లతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆగమ శాస్త్ర ప్రకారం వేద పండితుల సూచనలతో పనులు జరుగుతాయని చెప్పారు. భద్రాచలం పాటు పర్ణశాలలో కూడా భక్తులకు సౌకర్యవంతమైన వసతులు కల్పిస్తూ పుష్కరాల నాటికి ప్రధాన పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

# చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు

## మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు సిద్ధంగా ఉంచిందని తెలిపారు.ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 4 వేల 800 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 45 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా హమాలీల కొరత ఏర్పడిందన్నారు. తీవ్ర ఎండల కారణంగా కూడా కొంతమంది హమాలీలు పగటి వేళల్లో పనిచేయలేక పోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ప్రధానంగా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించినట్లు తెలిపారు. ఇసుక, సిమెంట్ తదితర రవాణాపై నియంత్రణ విధించి ధాన్యం తరలింపుకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ఈసారి పంట దిగుబడి భారీగా పెరగడంతో నిల్వ సమస్య కూడా ఎదురవుతోందన్నారు. అదనపు గోదాములు, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తేమ శాతం మించకుండా, శుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. క్వింటాల్కు ఐదు, ఆరు కిలోల వరకు అక్రమ కటింగ్లు చేస్తున్నారనే సమాచారం వస్తోందని, ఇది ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అవసరమైతే ప్రభుత్వం కొంత నష్టాన్ని భరించేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందించడంతో రైతులు రికార్డు స్థాయిలో వరి సాగు చేశారని తెలిపారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న కొనుగోళ్లు కూడా ప్రభుత్వం నిర్వహిస్తోందని, రైతులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు."చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది" అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు, కటింగ్లు అసలు ఉండకూడదని ఇప్పటికే కఠిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా రైస్ మిల్లర్లు అక్రమంగా కటింగ్లు చేస్తే ఆయా రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో 309 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు.ఇప్పటి వరకు 94,961 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగా, అందులో 80 వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు వివరించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తైన రెండు రోజులలోనే రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 167 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పంట కోత ఆలస్యంగా ప్రారంభమైనందున ప్రస్తుతం కొనుగోళ్ల వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పరిమాణం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం సేకరణ జరుగు తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం ఇదేనని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, కొత్తగూడెం ఎస్పీ బి. రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వ రరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను సత్కరించిన కాంగ్రెస్ నేతలు

### నాగలి బహూకరించి, ప్రశంసా పత్రాన్ని అందించిన రైతు బిడ్డలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు .గురువారం ఖమ్మం నగరానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి సైదబాబు ,సంక్రాంతి



నాగేశ్వరరావు ,మహమ్మద్ అఫ్రిప్ ,సంద్రా రాంబాబు ,నల్లమలఆనంద్ లు ఖమ్మం నుండి అశ్వారావుపేటకు వెళ్లి అక్కడి ఫామాయిల్ తోటలో మంత్రి తుమ్మలను కలిసి ఆయనకు నాగలి బహూకరించి ,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి తుమ్మలను ఘనంగా సత్కరించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ మంత్రి తుమ్మల సున్నితంగా తిరస్కరించారు .అప్పటికే సమయం ఆలస్యం కావడంతో మంత్రి తుమ్మల సన్మానాన్ని నిరాకరించడంతో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు కొంత నిరాశ గురయ్యారు .దీనిని గమనించిన మంత్రి తుమ్మల వారిని సముదాయించారు .అయితే గురువారం ఖమ్మం నుండి అశ్వారావుపేట వెళ్లిన కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మలను కలిసి ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వారితో మాట్లాడారు .ఖమ్మం లో జరిగిన సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారని అందుకు కృషి చేసిన కార్యకర్తలను ,నాయకులను తుమ్మల అభినందించారు .ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

## మొదటి పేజీ తరువాయి..

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్లస్టర్1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. అదే విధంగా గురువారం సాయంత్రం ఖమ్మం కార్పొరేషన్ 1, 59, 60 డివిజన్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. మంత్రి ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి మాట్లాడారు.

**నాడు వరి వేస్తే ఉరి.. నేడు కపట కన్నీరు!**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దొసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

**విషం కక్కుతున్న విపక్షాలు..**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

**అర్హతే ప్రామాణికం.. అండగా ప్రభుత్వం..**

ప్రభుత్వం రెండేళ్ళు పూర్తి చేసుకుని మూడవ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. కేవలం మంజూరు చేయడమే కాకుండా, ప్రతి సోమవారం పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం ద్వారా ధరణి కష్టాలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

**సమస్యలకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్**

నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్లస్టర్లుగా విభజించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇది 13వ క్లస్టర్ అని మంత్రి తెలిపారు. చిన్న చిన్న సమస్యలను వేదికపైనే పరిష్కరించేలా అధికారులను ఆదేశించడమే కాకుండా వారం రోజుల్లో పరిష్కరించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మూడు నెలల లోపు ప్రతి న్యాయమైన అర్జీని పరిష్కరించి తీరుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ప్రతి శాఖను విశ్లేషించి, ప్రజలకు మేలు చేయడమే ఈ 99 రోజుల కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

**అభివృద్ధి చూపించి మళ్లీ ఓట్లు అడుగుతా**

రెండు ఏళ్ల క్రితం ఈ డివిజన్లలో రోడ్లు, కరెంటు, తాగునీటి పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే ఆలోచించాలని మంత్రి అన్నారు. ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉందని, ఆ పనులు కూడా పూర్తి చేశాకే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని ఆయన స్పష్టం చేశారు. మాటలు చెప్పడం కాదు.. పని చేసి చూపించడమే తన నైజమని ఉద్ఘాటించారు.

**సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ...**

200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పాటు ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు పేద ఇంటి గుమ్మానికి చేరుతున్నాయని మంత్రి తెలిపారు. విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, ఆడపిల్లల కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు అర్హులైన వితంతువులు, వయోవృద్ధుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తున్నామని చెప్పారు.

**చేతల్లో చూపిస్తున్నాం..**

సొల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు.. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా ..5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ డీసీపీ రామానుజం, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, వార్డు కౌన్సిలర్లు బాణోత్ ప్రసాద్, రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట దివ్యాంగురాలు ఆందోళన

### ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం సంవత్సరం కాలంగా ఎదురుచూపులు

### నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

*కామేపల్లి ఏప్రిల్ 4, ప్రభాత వార్త :*

గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. కామేపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం దివ్యాంగురాలు అమ్మడి పూడి పద్మ ఆందోళన వ్యక్తం చేశారు. తన తండ్రి అమ్మడి పూడి సత్యం కు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని, రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రి తో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కామేపల్లి మండల తాసిల్దార్, ఇతర అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని, నోటికొచ్చినట్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని కన్నీటి పర్వతం అయ్యారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉ న్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





# పడకేసిన పాలన, వివాదాలతో కాలయాపన.

### ప్రస్తుతం దమ్మ పేట పంచాయతీ తీరు

### అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

### ఎమ్మెల్యే చొరవ కరువు

*దమ్మపేట రూరల్ మే 14 ప్రభాతవార్త :*

దమ్మపేట గ్రామ మేజర్ పంచాయితీ పాలనపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.గత ఏడాది పంచాయతీ ఎన్నికల అనంతరం నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పడటంతో అభివృద్ధి పనులు జోరు అందుకుంటాయనుకున్న ప్రజల ఆశలను గల్లంతు చేస్తూ నూతన పాలకవర్గం ఏర్పడినాటి నుండి నిత్యం ఏదొక రగడ అంతర్గతంగా రగులుతూనే ఉంది.పాలకవర్గం పరిపాలన పూర్తిగా పక్కనపెట్టి ఒకరిపైఒకరు నిందలు మోపుకోవటం,నిత్యం వివాదాలతో కాలయాపన చేస్తున్నారే తప్ప ఓట్లు వేసి ఎన్నుకొన్న ప్రజల బాగోగుల సంగతి మరిచారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాలకవర్గం ఏర్పడి దాదాపు ఐదునెలలు గడుస్తున్న పంచాయతీలో చెప్పుకోదగ్గ ఒక పని కూడా చేసిన దాఖలాలు కనిపించటం లేదు.ఓ వైపు ఎండలు ముదిరి రహదారులు నిప్పులు కక్కుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.రానున్న వర్షాకాలానికి తగ్గట్టు ముందస్తు పనులు ప్రణాళికలు ఏమీ లేకుండా రోజువారి పారిశుధ్య పనులతో కాలం వెళ్లదీస్తున్నారు.

**గతంలోనే గాడితప్పిన పంచాయితీ**

తాజాగా పంచాయతీ కార్యాలయంలో దొంగతనం జరిగి రికార్డులు పోయినప్పటికీ మీడియాతోపాటు కొందరు రాజకీయ నాయకుల మధ్య ఆసక్తికర చర్చ నడిచిందే తప్ప ప్రజలు పెద్దగా ఈ విషయంపై ఆసక్తి కనబరచలేదు దీనికి ప్రధాన కారణం గత 10ఏళ్లుగా ఈ పంచాయతీ కార్యాలయం వేదికగా నడుస్తున్న అవినీతి తతంగమే కారణమన్నది స్పష్టం.గత పదేళ్లుగా ఈ కార్యాలయంలో పాలించే నాయకుల మొహాలు మారాయేతప్ప పాలన అంతా ఒకేతీరున చేస్తున్నారని, ఎవరు అధికారం చేపట్టిన పంచాయతీ సొమ్మును దోచుకోవడానికే తప్ప ప్రజలకు మంచిచేయాలనే ఉద్దేశ్యం ఎవరికి లేదన్నది స్థానిక ప్రజల అభిప్రాయంగా మారింది.గత పాలకవర్గ హాయంలోనూ ఇదే తంతు అప్పటి సర్పంచ్ ను కీలుబొమ్మగా మార్చి పంచాయతీ నిధుల పెద్దఎత్తున దోచుకున్నారని ఆరోపణలు ఈ పంచాయతీపై ఉన్న విషయం తెలిసిందే.

**అయిదుగురు కాదు ఏడుగురు.**

గత పంచాయతీ ఎన్నికల్లో దమ్మపేట పంచాయతీలోని 14వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి 6 గురు సభ్యులు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో జనసేన 1, సిపిఐ 1 , సిపిఐ ఎంఎల్ 1 గెలిచాయి.బిఆర్ఎస్ పార్టీ నుంచి ఐదుగురు సభ్యులు ఎన్నిక కాగా జనసేన,సిపిఐ, సిపిఐ ఎంఎల్ పార్టీల కూటమిగా ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోగా, ఐదుగురు సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ రెండో స్థానానికి పరిమితమైంది అయితే ఇటీవల పంచాయతీలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సభ్యులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు, సిపిఐ పార్టీ నుండి మరొకసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ కు మద్దతు పలుకుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల బలం అనధికారికంగా ఏడుకు చేరుకుంది.కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో వార్డు సభ్యుడు సైతం తనకు అనుకూల నిర్ణయం వచ్చేవరకు వేచిచూసే దోరణిలో పార్టీలో కొనసాగుతూ అటూఇటూ ఊగిసలాడుతున్నట్టు సమాచారం.

**ఎమ్మెల్యే కు ప్రజల బాధ పట్టదా..!**

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొంత మండల కేంద్రంలో పంచాయతీలో ఇంత వివాదం నడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పట్టిపట్టనట్టు వ్యవహరించటం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో భోజనం నాణ్యత విషయంలో వంటపాత్రలపై ప్లేట్లను గిరాటుకొడుతూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో ఇంతటి రభస నడుస్తూన్న,పంచాయితీ సొమ్ము పక్కదారి పడుతుందని ఆరోపణలు వస్తున్నా,పాలన పక్కన పెట్టీ పాలకవర్గం ఘర్షణలకు దిగుతున్న ,నేరుగా పంచాయతీ కార్యాలయంలో దొంగతనం జరిగి రికార్డులు పోయినప్పటికీ ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన లేకపోవటం స్థానికులను మరింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఇప్పటికైనా ఎమ్మెల్యే కలుగజేసుకొని పాలకవర్గ సభ్యుల మధ్య వివాదాలను సద్దుమణిచి ప్రజలకు మేలైన పాలనా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డ యువకుడు

*చర్ల, మే 14 ( ప్రభాతవార్త ) :*

మండల కేంద్రంలోని పద్మశాలి బజార్ కు చెందిన ఆడెపు వినయ్ (18) గురువారం మద్యాహ్నం ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.చదువు పూర్తి చేసుకున్న వినయ్ గత కొంత కాలంగా తండ్రికి వ్యాపారంలో సహకరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మద్యాహ్నం గదిలోకి వెల్లిన వినయ్ ఆత్మహత్యకు పాల్పడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేరాలు-దారుణాలు

## కారు తో గుద్ది ఈడ్చికెళ్లిన ఘటనలో వ్యక్తి మృతి

*టేకులపల్లి మే 14 ప్రభాతవార్త:*

టేకులపల్లి మండల కేంద్రంలో మూడ్ తండాకు చెందిన మూడ్ నగేష్ 46 సంవత్సరాలు తండ్రి మంగ్య అనే వ్యక్తి బోడు సెంటర్ నుండి పై సెంటర్ వైపుగా నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనము ఇల్లందులో నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు వ్యక్తిని గుద్ది ఈడ్చుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది నగేష్ కు తలకు కాళ్లు చేతులకు గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందారు మృతుడి అన్న మూడ్ వశ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు

## ఏపీకే ఫైల్స్ పంపించి మొబైల్ నెంబర్ హ్యాక్.

**క్రెడిట్ కార్డ్,బ్యాంక్ ఖాతా నుండి 1.2 లక్షలు మాయం చేసిన సైబర్ నేరగాళ్లు.**

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు సైబర్ మోసం ఫిర్యాదు పై గురువారం పోలీసులు కేసు నమోదు చేసారు. బాధితుడు ఖమ్మం అర్బన్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన వ్యక్తి కాగా తన క్రెడిట్ కార్డు మరియు బ్యాంకు ఖాతా నుండి అనధికారికంగా డబ్బుల ను సైబర్ మోసాగాలు మాయం చేసినట్లు ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడి కథనం ప్రకారం, బాధితుడికి ఒక మొబైల్ నంబర్ నుండి తిశిరీ ఫైల్ పంపబడిందని,ఆ ఫైల్‌ను ఓపెన్ చేసిన తర్వాత మొబైల్ ఫోన్ హ్యాక్ అయినట్లు భావిస్తున్నారు. అనంతరం, తన క్రెడిట్ కార్డు ద్వారా సుమారు ..1,00,000 మరియు బ్యాంకు ఖాతా నుండి సుమారు ..12,200 అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు పేర్కొన్నారు. ఇట్టి లావాదేవీల సమాచారం వచ్చిన వెంటనే బాధితుడు బ్యాంక్ కస్టమర్ కేర్‌ను సంప్రదించి, ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930 కు ఫోన్ చేసి పిర్యాదు నమోదు చేసినట్లు గా తెలిపినారు. అనంతరం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు ఇట్టి పిర్యాదు పై క్రై . నెం.254/2026 గ్/్. 318(4) తీవిళీ 66దీ ।గి తిదిగి క్రింద కేసు నమోదు చేసినట్లు ఖానాపురం హవేలీ సిఐ భాను ప్రకాష్ తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి. సిఐ భాను ప్రకాష్.

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, నిరుద్యోగులను, ఇంట్లో ఉండే మహిళలు, ఇతరులకు అధిక లాబాలు వస్తాయని పెట్టుబడులు పెట్టాలని వారిని ప్రలోభపెట్టి అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి వారి ప్రమేయం లేకుండా సైబర్ నెరస్తూ లు డబ్బులను వారి ఖాతాలకు మల్లిస్తునారు. కావున పెట్టుబడులు పెట్టే ముందు వాస్తవికతను పరిశీలించి పెట్టు బడులు పెట్టాలని, అనధికారిక ్ర్ర ను క్లిక్ చేయవదు. సైబర్ నెరగాలు ఇతర మార్గాల ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారు కావున అప్రమత్తంగా వుంటే ఇట్టి సైబర్ నేరాల ను నీయంత్రించ వచ్చు అని ప్రతి ఒక్కరూ ఇట్టి సైబర్ నేరాల పై అవగాహన తో వ్యవహరించాలని తెలిపారు

## ఆంధ్రా నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఇసుక అక్రమ రవాణాపై ఉన్నతాధికారుల ఆదేశాలతో బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా గుండెబోయిన జంగయ్య, 49 సం, యాదవ్, చెన్నుగూడెం, నర్సింగ్ బట్ల గ్రామం, నల్గొండ జిల్లా అను వ్యక్తి ని పట్టుకొని విచారించగ తనకు చెందిన లారీలలో డ్రైవర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొయ్యలగూడెం ప్రాంతం నుండి ఎలాంటి చెల్లుబాటు అయ్యే రవాణా అనుమతులు, లేకుండా అక్రమంగా ఇసుకను లోడ్ చేసి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసపూరితంగా ఖమ్మం ప్రాంతంలోని ఇసుక వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్నాడని, గతంలో కూడా ఇటువంటి



ఇసుక అక్రమ రవాణా నేరము ల కు పాలుపడగ ఖమ్మం, నల్గొండ జిల్లా లో కేసులు నమోదు చేసినారు. అయినప్పటకి అతని ప్రవర్తన లో మార్పు రాలేదు మరలా అదే విదమైన ఇసుక అక్రమ రవాణా నేరము కు పాల్పడగా ఈ రోజు ఖానాపురం హవేలి పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినారు.

# లాటరీ పద్ధతిలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల ఎంపిక

**- పాల్గొన్న భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల బాలికలకు గురువారం ఐటీడీఏ కార్యాలయంలో పీవో బి.రాల్ సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో బి.రాల్ మాఆడ్లుతూ ఎంపిక కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆయన అన్నారు. పిల్లల యొక్క తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆయన అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, బీఈడీ కళాశాల



ప్రిన్సిపాల్ భవాని, సి ఓ ఈ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఏ సి ఎం ఓలు రమేష్, రాములు, ఏటీడీవో సత్యవతి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది రామకృష్ణారెడ్డి, పాష, రంగయ్య, ప్రసాద్, శ్రీధర్, మణికుమార్, సురేష్, భద్రం మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇరవెండిలో వెల్లివిరిసిన ఆత్మీయత

**- తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో గురువారం రాజకీయ, సామాజిక వర్గాల దృష్టిని ఆకర్షించిన ఆత్మీయ భేటీ జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాళ్లూరి పంచాక్ష రయ్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్ష రయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయ జీవితంలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక దర్శనం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అనంతరం నేరుగా ఇరవెండి గ్రామానికి చేరుకుని పంచాక్షరయ్య నివాసంలో ఆత్మీయంగా భేటీ అయ్యారు. తన నివాసానికి విచ్చేసిన మంత్రిని పంచాక్షరయ్య ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఇద్దరూ కొద్ది సేపు స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ స్థానిక పరిస్థితులు, ప్రజా సమస్యలు, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపహాడ్ సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తాల్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి చక్రవర్తి పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో బడిబాట

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రం దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యావారోత్స వాలలో 4వ రోజు గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభోత్స వ కార్యక్రమం వర్క్ షాప్ గ్రామంలో సర్పంచ్ పెద్దిం చిన్నక్క గ్రామస్థుల సమక్షంలో బడి బాట ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులతో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినారు గ్రామంలోని 5 సంవత్స రములు దాటిన ప్రతి బాలుడు/బాలిక బడి లోనే ఉండునట్లుగా తల్లిదండ్రులకు



అవగాహన కల్పించారు మధ్యాహన భోజనం పై అవగాహన నమ్మకమును పెంచుటకు ఆసక్తి కలిగిన తల్లిదండ్రులకు వంటల పోటీ నిర్వహించి ఉత్తమ వంటకు బహుమతి అందించారు ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ బైరెడ్డిసతీష్ గ్రామస్థులు కొత్తూరీ సీతారామారావు షేక్



హుస్సేన్ అహ్మద్ ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరీ శాస్త్రి, సరస్వతి నర్మదా ప్రసన్న చైతన్య రామకృష్ణ శ్రీను సత్యం బాబు మైకేల్ విద్యార్థులు తల్లిదండ్రులు మధ్యాహ్నాన భోజన కార్మికులు ఆది లక్ష్మీ ౖ ముత్యాలక్క లక్ష్మి ౖ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**- సీనియర్ల సలహ సూచనలను తీసుకుంటాం**

**- మండల కాంగ్రెస్ అద్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు**

చర్ల మే 14 ( ప్రభాతవార్త ):



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా విజయ్ కుమార్ నాయుడు నియమితులయ్యారు. పార్టీ జిల్లా అద్యక్షురాలు తోట ప్రసన్న ఎంఎల్ ఏ వెంకట్రావు సూచనలతో రాష్ట్ర అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీచేసారు. మండల అద్యక్షుడు గా ఎన్నికైన విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కి కృషిచేస్తానని అన్నారు. సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో అందరికి కులుపుకొని పనిచేస్తా అన్నారు. ఎంతోకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నందున ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజలకు చేరువ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కార్యకర్తలందరిని కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.


## ఏజన్సీ అబివృద్ధి ప్రధాత తుమ్మల

**- కాంగ్రెస్ నాయకులు పోలిన లంక రాజు**

చర్ల, మే 14 ( ప్రభాతవార్త ) :



తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సీనియర్ నాయకులు ఏజన్సీ అభివృద్ధి ప్రధాత రాష్ట్ర మార్కెటింగ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలిన లంకరాజు అన్నారు. మంత్రిగా ప్రజాసేవలో 40 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి క్రమశిక్షణ, పరిపాలనా దక్షత ప్రజల సమస్యలపై అవగాహనతో రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట గుర్తింపు పొందారన్నారు. నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతూ పలు కీలక పదవులు నిర్వహించిన ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు . ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేనివిగా నిలిచాయని రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు వ్యవసాయ రంగ బలోపేతం, గ్రామీణ అభివృద్ధి వంటి అంశాల్లో తుమ్మల తీసుకున్న నిర్ణయాలు వేలాది మంది రైతులకు, సాధారణ ప్రజలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయనను ప్రజలు అభివృద్ధి ప్రదాతగా అభివర్ణిస్తుంటారని తెలిపారు .ఈ సన్మాన కార్యక్రమంలో సుందరి సురేష్ పొట్రూ బ్రహ్మానంద రెడ్డి తదితరులు ఉన్నారు.




## మొబైల్ కోర్టుల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతిపత్రం**

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:



షెడ్యూల్డ్ ఏరియాల్లో అమలులో ఉన్న మొబైల్ కోర్టుల వ్యవస్థను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నెం.70 తేదీ 06 022026 ను పునఃపరిశీలించి ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావును భద్రాచలంలో కలిసి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ కోర్టులను రద్దు చేసి తిరిగి ఆ బాధ్యతలను ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల గిరిజనులు మరియు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని మంత్రికి వివరించారు. అలాగే, మొబైల్ కోర్టుల ఏర్పాటు వెనుక ఉన్న హైకోర్టు తీర్పులు, చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో న్యాయ సేవలు కొనసాగాలంటే జి.ఓ.ను వెంటనే పునఃసమీక్షి ంచాలని కోరారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొడాలి శ్రీనివాసన్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాతో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఆయన మరింత సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు కూడా కొడాలి శ్రీనివాసన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, వలవల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా తెల్లం హరికృష్ణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడిగా తెల్లం హరికృష్ణ ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న సూచనల మేరకు పిసిసి అధ్యక్షుడు బి మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడిగా మండలంలో పనిచేసిన హరికృష్ణను అధిష్టానం గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించింది ఈ సందర్భంగా హరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తనకు ఈ పదవి వచ్చేందుకు అన్ని విధాలా సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకొని వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు పేదలకు అందేలా తన వంతుకృషి చేస్తానన్నారు నూతనంగా మండల అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించిన హరికృష్ణ ను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందించారు.

# చట్టాన్ని మీ చేతిలోకి తీసుకోవద్దు

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మే 14:

చట్టాన్ని మీ చేతిలోకి తీసుకోవద్దు అని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యం బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలని,ఎక్కడైనా గోవులు రవాణా చేస్తే పోలీస్ కు సమాచారం ఇవ్వండని అన్నారు. సోషల్ మీడియాలో హిందూ, ముస్లిం తదితర ఘటనలతో పాటు అనుబంధ విషయాలపై తప్పుడు ప్రచారం చేయవద్దు అనిఅన్నారు. అనుమాన వొచ్చిన,సోషల్ మీడియాలో రెచ్చగొట్టే



మెసేజ్ లు వొచ్చిన స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వండని అన్నారు. అందరూ కలిసి మెలిసి బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు .ఈ సమావేశంలో సీఐలు, ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ జావిద్‌కి జ్ఞాపకార్థంగా అన్నం ఫౌండేషన్‌లో బట్టలు, పండ్లు పంపిణీ

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త:





ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్‌లో గురువారం మానసిక వికలాంగులు, పేదలకు మహమ్మద్ జావిద్‌కి జ్ఞాపకార్థంగా ఆయన కుమార్తెలు షహేలా జావీద్, మాదిహ జావీద్ బట్టలు, పండ్లు పంపిణీ చేశారు, ప్యూవర్లో కూడా ఎటువంటి సహాయం కావాలన్నా అన్నం ఫౌండేషన్ కి అండగా ఉండటానికి ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు, ముక్రం ఖాన్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం

**అభినందించిన డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా నాయకులు**


**ఘనంగా సత్కరించిన మండల కాంగ్రెస్ నాయకులు**

**టపాసులు కాల్చి సందడి చేసిన హస్తం శ్రేణులు, అభిమానులు**

**పింజర మడుగు గ్రామంలో ఆనందోత్సవంతో సంబరాలు**

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా పింజరమడుగు గ్రామానికి చెందిన సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు నియమితులయ్యారు.ఈ మేరకు టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ గురు వారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. రాంబాబు కామేపల్లి సొసైటీ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా, పింజరమడుగు జోహార్ లాల్ లిఫ్ట్ ఇరిగేషన్ కమిటీ చైర్మన్ గా పని చేసి తమకంటూ ప్రత్యేక గుర్తింపును పొందా రు.మండల అధ్యక్షులుగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబును ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య,జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి అభినందించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు . కొత్త లింగాల క్రాస్ రోడ్ లో దివంగత మంత్రి, ప్రజా హృదయ నేత రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు, అభిమానులు టపాసులు కాల్చి సందడి చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా



నియమించినందుకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు లకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, రాబోవు ఎన్నికల్లో విజయ సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాంబాబు స్పష్టం చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచడం జరుగుతుందన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయ డం జరుగుతుందన్నారు.హస్తం పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడటం జరు గుతుందన్నారు.తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు.రాంబాబు నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, మండల వాసులు, పింజర మడుగు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఆనందోత్సాహంతో టపాసులు కాల్చి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య లక్ష్మణ్, సుమన్ నాయక్, సూదనపు కోటయ్య, అంబటిపూడి సత్యం, ఎడ్లపల్లి శేషగిరిరావు,జర్పల పుల్ సింగ్, జర్పల గణేష్, హట్కర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి బిఆర్ఎస్ నాయకులు

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేవేండ్ల కృష్ణయ్య కుమారుడు రామారావు సీకుమారుడు వంశీకృష్ణ విజయలక్ష్మి ల వివాహం గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ మల్లెంపాటి నరసింహారావు, జాస్తిపల్లి మాజీ ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు.ఈ కార్యక్రమంలో మల్లెంపాటి అచ్చితరావు, దేవేండ్ల కోటేశ్వరరావు తది తరులు పాల్గొన్నారు.



# పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 14:



పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ పరిధిలో ఐ టీ డీ ఏ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన అందుబాటులోకి రావాలని అన్నారు . పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఉప ఇంజనీర్ రాజు,సహాయ ఇంజనీర్లు శ్రీకాంత్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## - టీజీఈ డబ్ల్యూఐడీసీ పనులపై సమీక్ష

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ అభివృద్ధి పనులపై అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహించారు. తెలంగాణ గిరిజన మరియు విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఆధ్వర్యంలో చేపడుతున్న కేజీబీవీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు ఈ సమావేశంలో ఏఈలు ఎం సత్య శ్రీనివాస్, యూసుఫ్ అలీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రమాదం ఓ కుటుంబానికి శాపంరోడ్డున పడ్డ కుటుంబం..

## - సాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారుల తల్లిదండ్రులు..

**సారపాక , ప్రభాతవార్త:** సారపాక లో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఇటీవల నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో జరిగిన అనుకోని ప్రమాదంలో ఓ కుటుంబం రోడ్డున పడింది. ధ్వజస్తంభం ప్రతిష్ట రోజున ధ్వజస్తంభం విరిగి పడటంతో సారపాక ఆర్సి వద్ద కిరాయి ఇంట్లో నివాసం ఉండే ప్రభాకర్ భార్య నర్మదా అనే మహిళకు రెండు కాళ్ళు, ఛాతి పక్కటెముకలు విరిగిపోయాయి. అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాధితురాలి భర్త ప్రభాకర్ ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారంలో (ఎస్ మాస్) కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వీరికి 5 సంవత్సరాల పాప, 18 నెలల పసికందు ఉన్నారు. ఇద్దరికీ తల్లిదండ్రులు లేకపోవడంతో గాయపడిన నర్మదాను చూసుకునే దిక్కులేదు. ప్రభాకర్ ఉదయం డ్యూటీకి వెళితే ఇంట్లో భార్యను, పిల్లలను చూసేవారు లేరు. వైద్య ఖర్చులు, ఇంటి అద్దె, పిల్లల పోషణ భారమై కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ప్రమాదం జరిగి నెల గడుస్తున్నా ఇప్పటికీ నర్మదా మంచం దిగలేదు. కనీసం ఇంకొక సంవత్సరం పాటు మంచానికి పరిమితమై ఉండాల్సిన పరిస్థితి.

## - సాయం కోసం ఎదురు చూపు..

"అయ్యో పాపం" అని సానుభూతి తెలిపేవారు తప్ప ఆదుకునేవారు కరువయ్యారు. దాతలు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని, అదేవిధంగా ఆలయ కమిటీ, ప్రభుత్వం న్యాయం చేయాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది.

సహాయ సహకారాలు అందించే దాతలు ఎవరైనా ఉంటే ప్రభాకర్ ఫోన్ పే నెం: 9963088619 ద్వారా లేదా నేరుగా నైనా సాయం అందించగలరు.



## మారుమూల ప్రాంతాల్లో గొత్తికోయలకు సాయం...

**లక్ష్మీదేవిపల్లి, మే 14 ప్రభాతవార్త:** బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్, బియాండ్ డోనర్ సంయుక్త ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని క్రాంతినగర్, గంగమ్మ కాలనీ మరియు రాజీవ్ నగర్ గ్రామాలకు చెందిన చిన్నారులకు రూ.25 వేల వ్యయంతో చెప్పులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా, సురక్షితంగా పాఠశాలకు వెళ్లేందుకు



ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నీలేష్, ఇండియన్ వాలంటీర్ రూప్లా నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

### - 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ, మే 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం పాత పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కార్పొరేటర్లను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను




కల్పిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఆకుల పద్మలత, ఉపాధ్యాయులతో పాటు వార్డు ఆఫీసర్ నరేష్, పాఠశాల ఆదర్శ అమ్మదీవెన కమిటీ చైర్మన్ జి. అదిలక్ష్మి, గ్రామస్తులు మసనం శరత్, బూసి శ్రీను, యాటానాని, బండారు తేజ, జి. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు రైస్ మిల్లర్లు సహకరించాలి

### - డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల


**పాల్వంచ, మే 14 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా రైస్ మిల్లర్లు సహకరించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు మిల్లర్లను కోరారు. ఈ మేరకు గురువారం కొత్వాల పాత పాల్వంచలోని అనాజ్ రైస్ ఇండస్ట్రీస్ కు స్వయంగా వెళ్లి మిల్లు యజమాని సయ్యద్ జానీమియా తో మాట్లాడారు. పాల్వంచలోని సత్యదేవా రైస్ మిల్లు యజమాని నరిగె అభిలాష్, సంతోషిమాత రైస్ మిల్లు యజమాని పసుమర్తి నాగేశ్వరరావులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఇటీవల వాతావరణం మారుతున్నదని, అకాల వర్షాలతో రైతులు బిక్కుబిక్కుమంటూ వుంటున్నారన్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకే రైతులు ధాన్యాన్ని



కల్లాలకు తీసుకువస్తున్నారని, కాటా వేయించి మిల్లులకు పంపించిన తర్వాత మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్ని శాఖల అధికారులు, మిల్లు యజమానులతో మాట్లాడారని, ఆయన ఆదేశాలతో ధాన్యం కొనుగోళ్లు వేగవంతమైనాయని కొత్వాల అన్నారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం వారికి అండగా వుంటుందన్నారు. కొత్వాల అభ్యర్థన మేరకు మిల్లర్లు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం తెచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తీసుకుంటామన్నారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడవల్లి కృష్ణని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు..

**పాల్వంచ, మే 14 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం




నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ ఎడవల్లి కృష్ణ అమెరికా పర్యటన



విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వారి నివాసంలో సన్మానించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరావు, కోటేశ్వరరావు, ఏలూరి రాజేష్ కుమార్, గులాం మతీన్, వెలిశాల రమేష్, సాంబయ్య, లోగానీ మురళి, రామ్ నాయక్, మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్గం అంకయ్య కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత

**పాల్వంచ టౌన్,మే 14,ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం తండా ఉపసర్పంచ్ మార్గం అంకయ్య కుటుంబాన్ని డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత పరామర్శించారు. ఇటీవల అంకయ్య తల్లిగారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లిన ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ



ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొత్త కృష్ణ, అర్తిమల్ల శ్రీకాంత్ తదితరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## విద్యా వారోత్సవాలు మే 15న గ్రంథాలయ దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, మే 14 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో విద్యా వారోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఈనెల 15న గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీ నిర్వహించబడునని గ్రందాయాల చైర్మన్ వీరబాబు తెలిపారు. మారుతున్న సమాజంలో గ్రంథాలయాల అభివృద్ధి వాటి ప్రయోజనాలుఖి అనే అంశంపై పోటీ ఉంటుందని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులు ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏడవ తరగతి నుండి డిగ్రీ వరకు ఆసక్తి గల ప్రతి విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు ఎవరైనా పాల్గొనవచ్చునని, వ్యాసరచన వక్తృత్వ పోటీలో బహుమతులు కూడా ఇవ్వబడును అదేవిధంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం కూడా నిర్వహించబడును అందుల పుస్తకలిపి బ్రెనీలిపి పుస్తకాలు కూడా ప్రదర్శించబడును బ్రెయిలీ అంధుల కోసం రచించిన పుస్తకమైన బ్రెయిలీ లిపి గ్రంథాలను కూడా ప్రదర్శించబడునని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించబడునని అన్నారు.

## మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**పాల్వంచ టౌన్,మే 14,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నలభై సంవత్సరాల రాజకీయ జీవితాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. గత నలభై ఏళ్లుగా కొనసాగుతున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఇద్దరు నాయకులు పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. అలాగే వనమా వెంకటేశ్వరరావు యాభై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులుగా ప్రజలకు అందించిన సేవలను మంత్రి తుమ్మల కొనియాడారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల మనసుల్లో వనమా చెరగని ముద్ర వేసుకున్న ప్రజానాయకుడని ప్రశంసించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వనమా దంపతులను సన్మానించి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, తుమ్మల, వనమా అభిమానులు పాల్గొన్నారు.



# ముత్యాలంపాడులో వైభవంగా "బొడ్రాయి" విగ్రహ ప్రతిష్ట

**- భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తిన మహిళలు**

**- ముగిసిన మూడు రోజుల ఉత్సవాలు**

**- హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**



**ములకలపల్లి, మే 15 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో సీతాల పరమేశ్వరి, నాభిశీల (బొడ్రాయి) విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా ముగిసింది. గత మూడు రోజులుగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. బుధవారం ముగింపు వేడుకల సందర్భంగా భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక సందడితో ముత్యాలంపాడు పులకించిపోయింది.

### - గ్రామదేవతల ఊరేగింపు.. భక్తుల నృత్యాలు..

ఉత్సవాల్లో భాగంగా బొడ్రాయి మరియు ముత్యాలమ్మ గ్రామ దేవతల విగ్రహాలను గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. డప్పు వాద్యాల హోరు, యువకుల నృత్యాల మధ్య ఊరేగింపు కోలాహలంగా సాగింది. గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొని, తలలపై బోనాలను ధరించి భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలతో గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంది.



### - ఎమ్మెల్యేకు ఘన సన్మానం..

ఈ ప్రతిష్టా కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకుంటున్న గ్రామ ప్రజలను, మహిళలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

### - సుఖశాంతులకు గ్రామదేవతలే మూలం..

మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నా, పాడిపంటలు సమృద్ధిగా పండాలన్నా గ్రామ దేవతల ఆశీస్సులు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, అడపా నాగేశ్వరావు, నాయకులు సోయం వీరభద్రం, పామర్తి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ కల్లూరి కిషోర్, సోడె చైతన్య, ఊకె రవి గ్రామస్థులు కుంజా జగన్, ప్రవీణ్, చిట్టిబాబు, రాంబాబు, బాలరాజు, మడకం శ్రీనివాస్, పొడియం శ్రీను, మడకం నాగరాజు, రాజారావు, కుంజా నాగరాజు, రమణబాబు, ఇంటిక ముత్యాలరావు, పండు రాజబాబు, పొడియం కృష్ణ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యా వారోత్సవాలు ప్రారంభం

**- ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల సమావేశాలు**

**పినపాక, ప్రభాతవార్త, మే 14:**

పజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుంచి 17 వరకు మండల వ్యాప్తంగా గ్రామాలలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ఎంఈఓ నాగయ్య తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు -తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో బోధన, రెండు జతల యూనిఫామ్‌లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, కంప్యూటర్ విద్య, యోగ, కరాటే శిక్షణ, బాలికలకు సైకిళ్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. వారంలో మూడు రోజులు గుడ్డు, మూడు రోజులు రాగి జావా అందిస్తున్నారని, ప్రస్తుత విద్యా



సంవత్సరం నుంచి 11 వస్తువులతో కూడిన కిట్‌ను కూడా విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని విద్యను బోధిస్తున్నామని వివరించారు. కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కొమరం నాగయ్య, ప్రధానోపాధ్యాయులు కె. రమణ, విజయలక్ష్మి మ్మ, మాధవరావు, గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కోలేటి భవానీశంకర్ సస్పెన్షన్

**- పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, మే 14:**

పార్టీ కార్యకలాపాలు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు పినపాకకు చెందిన కోలేటి భవానీశంకర్‌ను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల బిఆర్ఎస్ అడహాక్ కమిటీ ప్రకటించింది. ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్‌లో గురువారం నిర్వహించిన ముఖ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రిని ప్రశంసిస్తూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, ప్రెస్‌మీట్లు నిర్వహించడం పార్టీ వ్యతిరేక చర్యగా గుర్తించామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ



మంత్రిని పొగడడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్లనే భవానీశంకర్‌పై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై కోలేటి భవానీశంకర్‌కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి భద్రయ్య, దాట్ల వాసుబాబు, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, గుమ్మడి గాంధీ, రాయల బాబు, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కొండేరు నాగభూషణం, ముక్కు నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నిబద్ధత గల నాయకులు బసవయ్య, నర్సింహరావు వర్ధంతి

**- సభలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ**

**బోనకల్, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల నాయకులు మాజీ సర్పంచ్ వంగాల బసవయ్య, మాజీ ఎంపిటిసి మరీదు నరసింహరావులు నిబద్ధత గల నాయకులని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బెజవాడ రవిబాబు కొనియాడారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో వంగాల బసవయ్య 11వ, మరీదు నరసింహరావు 4వ వర్ధంతి సభలను గురువారం నిర్వహించారు. ముందుగా వారి స్మారక స్థూపాలకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ నిజానికి భారత ప్రజాస్వామ్యాన్ని ప్రజల వైపు నిలబెట్టడంలో, అధికారాల అహంకారానికి అడ్డుకట్ట వేయడంలో, కార్మిక రైతాంగ వర్గాలకు అండగా నిలబడడంలో కమ్యూనిస్టులే కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. భారతదేశంలో ఎనిమిది గంట పనివిధానం, కనీస వేతనాలు, కార్మిక హక్కులు, రైతు సంఘాల బలం, భూసంస్కరణలు, ప్రభుత్వ రంగ పరిరక్షణ ఇవన్నీ ఒక్క రోజుల్లో ఏర్పడినవి కావనీ, వీటి వెనుక దశాబ్దాల పాటు సాగిన వామపక్ష పోరాటాల చరిత్ర ఉందని అన్నారు. నేడు సాధారణ ఉద్యోగి పొందుతున్న హక్కులు కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే సాధ్యమయ్యాయి. ఈ ఉద్యమాల వెనుక అనేకమంది త్యాగాల చరిత్ర ఉందని అన్నారు. సీనియర్ నాయకుడిగా బసవయ్య పార్టీ నిర్మాణంలో, గ్రామ అభివృద్ధిలో కీలకభూమిక పోషించరన్నారు. మాజీ సర్పంచ్గా, సిపిఐ మండల కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజల కోసం, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన నేతగా బసవయ్య నిలిచారన్నారు. మరీదు నర్సింహారావు సిపిఐ గ్రామ కార్యదర్శిగా, ఎంపిటిసీగా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా పనిచేశాడన్నారు. నీతి, నిజాయితీ మారుపేరుగా నర్సింహరావు నిలిచాడని అన్నారు. బసవయ్య, నర్సింహరావులు లేనిలోటు మోటమర్రి గ్రామానికి, మండల పార్టీకి తీరనిలోటన్నారు. రానున్న రోజుల్లో వారి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, శాఖ కార్యదర్శి వంగాల కృష్ణ, నాయకులు మరీదు నాగేశ్వరరావు, వంగాల బ్రహ్మం, వంగాల నరేంద్ర, వంగాల గోపి, మరీదు మల్లయ్య, రెడ్డిమల్ల నాగయ్య, నాగమణి, వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా మాలోతు మంగీలాల్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 14:**



మండల పరిధిలోని గంగారంతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే గిరిజన రాజకీయ నాయకుడు మాలోత్ మంగీలాల్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ, గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకులు, కార్యకర్తల సహకారంతో తన వంతు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అన్ని రంగాల్లో మండలం అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు మాలోత్ మంగీలాల్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## 29వ వార్డులో నూతన బోర్...

**కొత్తగూడెం టౌన్, మే 14 ప్రభాతవార్త:**
కార్పొరేషన్ 29వ డివిజన్ పరిధిలో గల న్యూ గొల్లగూడెం లో డాక్టర్ అలీ బాబా ఇంటి ముందు డివిజన్ కార్పొరేటర్ మల్హోత్రా సాగర్ డివిజన్ లో వేసవి కాలంలో ప్రజలకు అత్యవసరమైన త్రాగు నీటిని అందించడానికి దిగ్విజయంగా 3 వ బోర్ ను వేయించడం జరిగినది. ఈ సందర్భంగా డివిజన్లో ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ మల్హోత్రా సాగర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ పెద్దలు, మాజీ స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, షేక్ జానీ, ఎత్తు సమ్మయ్య, పాసికంటి రమేష్, బొమ్మిసెట్టి కిరణ్, రామాచారి, టెంట్ హౌస్ ప్రకాష్, మారపల్లి రవి, నీలం పుల్లయ్య, బుధారపు శ్రీను, బుధారపు వెంకన్న, కొబ్బరి కాయలు కొట్టి బోర్ పనులు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు మల్హోత్రా కుమార్, వేముల పవన్,



లేతాకుల నాగరాజు,సాగంటి రవి, చింతల రాము, రేగుల రాజేష్, లగిశెట్టి ప్రసాద్, గుడిసె శ్రావణ్, బుధారపు చరణ్, మహమ్మద్ జఫ్ఫ, గుర్రాల సాయి, వెలిశాల పవన్, డివిజన్ మహిళలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## అమరజీవి జార్జికి ఘన నివాళులు

### - వర్ధంతి సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద

**కొత్తగూడెం టౌన్, మే 14 ప్రభాతవార్త:**
కామ్రేడ్ జార్జ్ పోరాటాల స్ఫూర్తితో సింగరేణి సంస్థ, కార్మిక చట్టాల రక్షణకు పోరాటాలు మరింత ఉధృతం చేయాల్సిన పరిస్థితి ఉందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు మందా నరసింహారావు అన్నారు. సిఐటియు వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జ్ 35వ వర్ధంతి సందర్భంగా రామవరం లోని జార్జి స్థూపం వద్ద వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సిఐటియు జెండాను సిఐటియు సీనియర్ నాయకులు ఎంఎస్ ప్రకాష్ ఆవిష్కరించిన అనంతరం జార్జ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. సిఐటియు బ్రాంచి అధ్యక్షులు గాజుల రాజారావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో మంద నరసింహారావు మాట్లాడారు. సింగరేణిలో సీఐటీయూ కార్మిక సంఘం ఏర్పాటు చేసి, కార్మికుల హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసిన జార్జి స్ఫూర్తి నేడు చాలా అవసరమని అన్నారు. సింగరేణి సంస్థ తిరోగమన పరిస్థితిలో ఉందని, సంస్థను కాపాడుకోవడానికి, కార్మికుల హక్కులు రక్షించుకోవడానికి పోరాటాలు తప్పవని తెలిపారు. సింగరేణి లో ప్రస్తుతం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న పరిస్థితుల్లో జార్జి చూపిన పోరాట స్ఫూర్తిని తీసుకొని కార్మికుల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపు



నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను సింగరేణిలో అమలు చేస్తుంటే సింగరేణిలోని గెలుపొందిన కార్మిక సంఘాలు మౌనంగా ఉండడం కార్మిక లోకానికి నష్టదాయకమన్నారు. అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలుచేసి, సింగరేణి సంస్థ, కార్మిక చట్టాలు రక్షించుకోవడానికి ఐక్య పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం న్యాయవాది, ఐలూ రాష్ట్ర నాయకులు రమేష్ కుమార్ మక్కాడ్, రిటైర్డ్ సింగరేణి జిఎం పి. శ్రీనివాసరావు, కే హెచ్. ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు గాజుల రాజారావు, వై.వి.రావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్. ప్రకాష్, రిటైర్డ్ సింగరేణి జనరల్ మేనేజర్ పి.శ్రీనివాసరావు, నందిపాటి రమేష్, మహ్మద్ అలీ, సూర్యనారాయణ, కొత్తపెల్లి రమేష్ బాబు, ఎలగొండ రఘు, కూరపాటి సమ్మయ్య, గడాల నరసింహారావు, పోశం, పప్పుల వెంకటి, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండలి జిల్లా నూతన కమిటీ ఎన్నిక...

### - అధ్యక్ష కార్యదర్శులు గా శనగారపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు

**పాల్వంచ, మే 14 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజానాట్య మండలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాల్గవ మహాసభలు బుధవారం పాల్వంచ లోని చంద్ర రాజేశ్వరరావు భవన్ లో శనిగారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభల కు ముఖ్య అతిథులుగా సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యస్కే సాబీర్ పాషా, తెలంగాణ ప్రజానాట్య మండలి అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి వేముల కొండలరావు లు హాజరయ్యారు. సభ అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ సలహాదారుడిగా వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కాటూరి రాము, అధ్యక్షుడిగా శనిగారపు శ్రీనివాస్, కార్యదర్శి గా నిమ్మల రాంబాబు, ఉపాధ్యాక్షులుగా మేదిని లక్షీ ్మ, కటకం కొమరయ్య, సహాయ కార్యదర్శులు గా దార్ల లక్షీ ్మ, కోటమర్తి శ్రీనివాస్, వజ్జా రాజేశ్వరి, కోశాధికారి గా రామడుగు రామాచారి, సభ్యులు గా అల్లి వెంకటేశ్వర్లు, సత్యశ్రీను, ఇరుకు రామారావు, హెచ్ వెంకన్న, పగిడిపల్లి సంజీవరావు, కేలోత్ క్రిష్ణ, కాకటి స్వరూప, తాటి నాగరాజు, భూక్యా బిక్కులాల్, కోట సుందర్రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సభలో సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఎఐటియుసి జిల్లా నాయకుడు అన్నారపు వెంకటేశ్వర్లు సందేశ ప్రసంగం ఇచ్చారు.

## కళాశాల భూములను పకడ్బందీగా పరిరక్షిస్తాం

### - యూజీసీ భవనాన్ని బాలికల హాస్టల్గా మార్చేందుకు కృషి
### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

**లక్ష్మీదేవిపల్లి, మే 14 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కళాశాల నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూరుస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పూర్ణచంద్ర రావు అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. కళాశాల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంతో పాటు, ప్రస్తుత భవనాలను విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా తరగతి గదులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. యూజీసీ నిధులతో నిర్మించిన భవనాన్ని బాలికల హాస్టల్గా వినియోగించుకునేలా తక్షణమే అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాల అభివృద్ధికి పూర్వ



విద్యార్థులు చేస్తున్న కృషి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు సందీప్, కార్యదర్శి కాసుల వెంకట్, సి పి ఓ సంజీవరావు, ప్రముఖ న్యాయవాది రబ్, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, రామస్వామి, పాత్రికేయులు నాగాచారి, లోగాని శ్రీనివాస్, తారక రామారావు, రాజేష్, రవి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యురాలికి అండగా...

### - ఆదుకున్న ఖమ్మం అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్

**కొత్తగూడెం టౌన్, మే 14 ప్రభాతవార్త:**



మతి స్థిమితం లేని ఒక మహిళా ఒంటి పై దుస్తులు లేకుండా 10 రోజుల నుండి తిరుగుతుంది అని సుజాత నగర్ నివాసి వెంకటరావు మహిళా హెల్ప్ లైన్ నెంబర్ కాల్ చేసి మహిళా శిశు సంక్షేమ శాఖ లో పని చేస్తున్న సఖి సిబ్బందికి తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సహకారంతో సఖి టీం సుజాత నగర్ చేరుకొని, ఆ మహిళని గుర్తించి, ఆమెకి అన్నం పెట్టి, నచ్చజెప్పి బట్టలు తొడిగించి, ఆమెకి సరియైన వైద్య కోసం, ఇలాంటి మతిస్థిమితం లేని వారికీ మానవ సేవానే మాధవ సేవా అని సేవా చేసి, మంచిగా మారాక వారి కుటుంబానికి చేర్చే దేవుడు ఖమ్మం అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్ ని పిలిపించి అతనికి అప్పగించిడం జరిగింది.



## పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రుద్రంపూర్, మే 14 ప్రభాతవార్త:**
నీట్2026 పేపర్ లీకేజీ ఘటన కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై




జరిగిన దాడి అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రుద్రంపూర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్షా పత్రాలు వాట్సాప్, టెలిగ్రామ్ వేదికగా లీక్ అవ్వడం విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివే పేద విద్యార్థుల కలలను విద్యా మాఫియా ఛిద్రం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీఏ లోని లోపాలను సవరించి, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని తీసుకురావాలని, లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్, నవీన్, మహేష్, సంతోష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా పర్సనల్ మేనేజర్కు సన్మానం...

**రుద్రంపూర్, మే 14 ప్రభాతవార్త:**
బిసి ఓబీసీ కొత్తగూడెం ఏరియా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సకినాల సమ్మయ్య అధ్యక్షతన నూతనముగా పర్సనల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తిరుపతి నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ అండ్ ఓ బి సి అసోసియేషన్ సభ్యులు అనంతరామయ్, మురళి, సందబోయిన శ్రీనివాస్, మెంగని.అశోక్, వల్లాల సాంబమూర్తి, పిల్లి.భరత్, వాసంపల్లి. రాహుల్, లగ్గాల అజయ్, వలబోజు రమేష్ కుమార్, దాసరి రవికాంత్, అమృత.జనార్ధన్ రావు, నాలె.మల్లికార్జున్, నరసింహమూర్తి, వేల్పుల. వినయ్, బింగి గోపాల్, బెజ్జంకి శ్రీనివాస్, కార్తీక్ చంద్ర యాదవ్ పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు

**- మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**





పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 25న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**- కనీస వేతనం ప్రభుత్వం అమలు చేయాలి**

**- విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల మెడికల్ కాలేజీల శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కార్మికుల అసోసియేషన్**

**ఖమ్మం మే 14, ప్రభాతవార్త :**




ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ నుంచి ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లోకి విలీనం చేయాలని , కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్ రాష్ట్రవ్యాప్త కార్మికులు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ పేషెంట్స్ సెక్యూరిటీ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నమని కానీ సమస్య మాత్రం పరిష్కారం నేర్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని జీతం నేరుగా ప్రభుత్వం నుంచే ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ద్వారా చెల్లించాలని, ప్రతి కార్మికుడికి ఎంప్లాయర్ షేర్ ద్వారా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తాడుపాటి ఏజెన్సీ ద్వారా తాము పని చేస్తున్నామని, ఈ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. ప్రతి కార్మికుడికి నెలలో నాలుగు రోజులు సెలవు దినాలు, రెండు సిఎల్‌ఏలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా వర్తించాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బెడ్ సైడ్ కాంట్రాక్టర్ విధానం తీసివేసి ,తెలంగాణ రాష్ట్రంలో డిఎంఈ, టి వివి పి కింద పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కు వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్బ రామ, గొర్రె నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి అంబేద్కర్, ఉపాధ్యక్షులు రాయల రమాదేవి, అడపాల అపర్ణ, బడిషా, హరీష్, ప్రధాన కార్యదర్శి కర్రీష జగదీష్, సహాయ కార్యదర్శి ఎస్.కె సైదాబీ, డి. భాను, వల్లపురమ్య , కోశాధికారి బత్తుల మమత, ఏపూరి నాగమల్లిక, ఈసీ నెంబర్లు జి. నాగేంద్ర, బి. సీతారాములు, ఎస్.కె నస్రిన్, సుసద్ర , పి. కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో అటవీ అభివృద్ధి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**- డిఎం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సిబ్బంది**

**సత్తుపల్లి మే 14 ప్రభాతవార్త:** తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ







ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి పట్టణంలో డివిజనల్ మేనేజర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు మూడు రోజులపాటు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నసందర్భంగా పట్టణంలో తొలిరోజు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగారం ప్రాథమిక ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అవినాష్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించి సిబ్బందికి వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎం చంద్రమోహన్ తో పాటు, ప్లాంటేషన్ మేనేజర్లు చంద్రకళ, చారి, డిపిఎం కోటేశ్వరి, పలువురు సిబ్బంది హాజరైయ్యారు.

## జిల్లా సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 14:** మండల పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల సరిహద్దు వినోబానగర్ గ్రామం వద్ద తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. చెక్ పోస్ట్ వద్ద ఆ శాఖ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర నిఘా ఉండాలని, నిరక్ష ్యల్లి చేయవద్దని ఆదేశించారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను కచ్చితంగా తనిఖీ చేయాలని సూచించారు. వెంట జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ఉన్నారు.






## కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా గుజ్జర్లపుడి రాంబాబు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 14:**

టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండల అధ్యక్షులుగా గుజ్జర్లపుడి రాంబాబు ను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు.గురువారం ఖమ్మం లోని సంజీవరెడ్డి భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అదేవిధంగా ప్రతి గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణికార్యక్రమం నిర్వహించనైనదని. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన మాజీ మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా వారికి అధినాయకత్వ సహకారంతో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు, అదే విధంగా నూతనంగా కామేపల్లి మండల అధ్యక్షులు గుజ్జర్లపుడి రాంబాబు కు అభినందనలు తెలిపారు.ఈ కామేపల్లి మండల కమిటీ అధ్యక్షనియామకానికి సహకరించిన టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోరం కనకయ్య కు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాయని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్యక్రమంలో వైరా నియోజకవర్గ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా పుల్లయ్య, కొప్పుల ప్రభావతిరెడ్డి, పమ్మి అశోక్, భానోత్ రామ్మూర్తి నాయక్ ,షేక్ మస్తాన్, కొట్టే రాజశేఖర్, పాటి నర్సయ్య, బిక్యా నాయక్,తూములూరి లక్ష్మీ ్మ నరసింహారావు,దామా స్వరూప, గజ్జి సూర్యనారాయణ, రంగా జనార్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జూన్‌లో వనజీవి రామయ్య స్మారక వనానికి శంకుస్థాపన

**- మంత్రి పొంగులేటి హామీ... కలెక్టర్‌కు ఆదేశాలు..**

**ఖమ్మం రూరల్,ప్రభాతవార్త,మే 14:**

పర్యావరణ పరిరక్షణే శ్వాసగా, కోటి మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వచ్చే నెల జూన్ లో స్మారక వనానికి అంకురార్పణ చేయనున్నట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన ఖిప్రజాదర్బార్ఖిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామయ్య సతీమణి జానమ్మ మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్య సేవలను స్మరించుకుంటూ జూన్‌లో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని, జానమ్మకు ప్రభుత్వ పింఛను అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. స్మారకం కోసం తక్షణమే స్థలాన్ని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ‘వృక్షోరక్షి తి రక్షి త్: అనే నినాదాన్ని తన జీవితాంతం ఆచరించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

# మణుగూరులో న్యాయ చైతన్య సదస్సు

## - మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాలపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, మే 14:**
మణుగూరుమండల లీగల్ ఎయిడ్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు కోర్ట్ ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల లీగల్ అథారిటీ చైర్మన్, ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి హాజరై మానవ అక్రమ రవాణా, వాణిజ్య దోపిడీ నిరోధక పథకం2015 కింద బాధితులకు అందే న్యాయ సహాయం, రక్షణ చర్యలు, ప్రభుత్వ పునరావాస అవకాశాలు,జాగృతి పథకం2025లో భాగంగా సురక్షి త్ బచ్పన్ - సురక్షి త్ భవిష్య కార్యక్రమం ద్వారా చిన్నారుల రక్షణ, పోక్సో చట్టం నిబంధనలు, బాలల హక్కుల పరిరక్షణపై కక్షిదారులకు అవగాహన కల్పించారు. మండలీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది వీరంకి పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గురు కృష్ణ, న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు, జాడి చొక్కారావు, కర్న విజయ్, మేదరమెట్ల శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, ఈర్ల రాము, పోశం భాస్కర్, బిక్కసాని శ్రీనివాస్, బొంతు సునీత, తాటి వందన, వాసవి, లీగల్ సెల్ కోఆర్డినేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.







# దిశా కమిటీలో సర్పంచ్ మద్దెల సమ్మయ్యకు స్థానం

**పినపాక, ప్రభాతవార్త, మే 14:**



ఐదుగురు సభ్యులతో కూడిన దిశా కమిటీలో మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మద్దెల సమ్మయ్య నామినేట్ అయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రం పినపాకలో గురువారం ఆయన మాట్లాడుతూ తనకు దిశా కమిటీలో అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ అంకిత్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రజల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన నాయకత్వానికి న్యాయం చేసేలా పనిచేస్తానని మద్దెల సమ్మయ్య తెలిపారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు





**మణుగూరు, ప్రభాతవార్త, మే 14:**
సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు గురువారం మణుగూరు ఏరియాలో పర్యటనలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలిసి పీ కే ఓసి4, మణుగూరు ఓసి గనులను వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. అనంతరం పీకే ఓసి2 గనిలో విపిఆర్ కంపెనీ వద్ద వర్క్ షాప్ లో ఉన్న డంపర్ల టైర్లు, డ్రమ్స్, పని గంటల విధానం, వాటిని పరిశీలించే పద్ధతి సంబంధించిన అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యమైన పరికరాలను ఉపయోగించి, ఎప్పటికప్పుడు, పర్యవేక్షిస్తూ ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పర్యటన తర్వాత జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించి రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా చేయాలని 202627 సంవత్సరపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 65 మిలియన్ టన్నుల ఉత్పత్తికి కృషి చేయాలని అన్నారు. మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రిక శక్తి, అన్నీ రకాల వనరులను యాజమాన్యం వెనువెంటనే ఆమోదం తెలుపుతూ ఉంది. కావున, పని గంటలు పూర్తిగా సద్వినియోగపర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగా వినియోగించుకుంటూ బొగ్గు ఉత్పత్తి, ఓబి వెలికితీత, బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలన్నారు. ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతో పాటు కంపెనీ 202627 వార్షిక లక్ష్యమైన 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి తోడ్పడేలా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో తమ వంతు బాధ్యత నిర్వహించాలని అన్నారు. మణుగూరు ఏరియా 202627 సంవత్సరపు ఏరియా నిర్దేశిత వార్షిక లక్ష్యమైన 96.26 లక్షల టన్నుల టార్గెట్ ను చేరుకొనుటకు అధికారులు, కార్మికులు, సూపర్ వైజర్లు సమిష్టి కృషితో అధికోత్పత్తికి పాటు పడాలి అన్నారు. మణుగూరుఓసి ఎక్స్ టెన్షన్ కొరకు సంబంధించిన అధికారులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బి. శ్రీనివాస చారి, శ్రీరమేష్, ఆర్. శ్రీనివాస్, సిహెచ్.రాంబాబు , డి.వెంకట రామారావు, ఎస్. రమేశ్,ఈ. శ్రీనివాస్, వేణుమాధవ్, వీరభద్ర రావు , మదన్ నాయక్, రామకృష్ణ ,సురేశ్ కుమార్, రమణ రెడ్డి , బైరెడ్డి వెంకటేశ్వర్లు,ఎల్. దయాకర్, నాగరమేష్, డాక్టర్ జ్యోతిర్మాయి పి.రమేశ్, కే. శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

## - పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 14:**



ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ లో మంచినీటి బోర్ పనులకు భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డిఈ బ్రహ్మ దేవ్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏఈ అరుంధతి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బీసీ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ మొట్లకు మొలకలొచ్చేనా..?

- అభివృద్ధి మాటున జరుగుతున్న ప్రకృతి వినాశనం
- రోడ్డు విస్తరణ పనుల్లో ప్రకృతి విధ్వంసం
- అధికారులకు తెలిసే జరుగుతుందా...!
- జీవం పోసే చెట్లను నిర్జీవంగా మారుస్తున్న గుత్తేదారు
- భారీ యంత్రాలతో చీల్చి చెండాడుతున్న వైనం
- నీళ్ల పోయకుండానే మొట్లు చిగురుస్తాయి అంటున్న సూపర్వైజర్లు
- అడ్డంకి కాని చెట్లను కూడా కూకటివేళ్లతో పెకిలింత
- ఉదయం ఉన్న పీకేసిన చెట్లు సాయంత్రానికి మటు మాయం





**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 14:** అశ్వాపురం మండలంలో అశ్వాపురం మండల కేంద్రం నుండి మొండికుంట వరకు రోడ్డు విస్తరణ పనులలో అభివృద్ధి పేరున వినాశనం చోటు చేసుకుంది. రోడ్డుకి ఇరుప్రక్కల ఉన్నటువంటి భారీ వృక్షాలను సదరు గుత్తేదారు చీల్చి చెండాడుతున్నాడు. భారీ యంత్రాలతో చెట్లను విరగగొట్టి జీవం పోసే చెట్లను నిర్జీవంగా మారుస్తున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకి కానీ చెట్లను కూడా కూకటి వేళ్లతో పెకిలించి కలప రూటు మారుస్తున్నారు. 25 కోట్ల రూపాయలతో నిర్మాణం జరుపుకుంటున్న ఈ రోడ్డు విస్తరణ పనులు పర్యవేక్షణ లోపం మాటున ప్రకృతి విధ్వంసం జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విస్తరణ పనుల్లో అడ్డంకి గా మారిన భారీ వృక్షాలను జాగ్రత్తగా కొమ్మలను వేరు చేసి వాటి మొదళ్లను చెట్ల వేరు వ్యవస్థ నష్టపోకుండా జాగ్రత్తగా పక్కన నాటాల్సి ఉంది. ఈ చెట్ల మొదళ్లను నాటే క్రమంలో వాటికి సరైన విస్తీర్ణంలో గుంత, వేరు వ్యవస్థ విస్తరించడానికి మెత్తటి మట్టి, ఎరువు, పంచభూతాలలో భాగమైన నీటిని అందించాల్సిన అవసరం ఉంది. ఇది ఏమీ లేకుండా భారీ యంత్రాలతో ఇష్టం వచ్చిన రీతిన విధ్వంసం సృష్టించి, చెట్ల కొమ్మలను వేరుచేసి,ఆ చెట్ల మొదళ్లను ఒక గుంత తీసి దానిలో పాతి మమ అనిపించారు. అటవీ శాఖకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రకృతిని విధ్వంసం సృష్టిస్తూ ఉంటే సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం విశేషం. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నటువంటి సదరు గుత్తేదారుకు సంబంధించిన సూపర్వైజర్లు గుంత తీసి మొదళ్లను పక్కన పెడతాం, నాటుకున్నా, నాటుకోకపోయినా మాకు సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా భారీ వృక్షాలను, రోడ్డు విస్తరణకు అడ్డం రాకపోయినా,కూకటి వేళ్లతో పెకిలించి తమ ఇష్టా రీతిన విధ్వంసం సృష్టిస్తున్నారు. ఉదయం పెకిలించినటువంటి భారీ వృక్షాలు సాయంత్రానికి మటుమాయం అవటంలో అంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రాణం పోసే చెట్లని ఇంతటి విధ్వంసం గా నరికేస్తూ,చెట్లను భారీ యంత్రాల సహాయంతో చీల్చుతుంటే సంబంధిత శాఖల అధికారులు కనుచూపుమేరకైనా కనపడకపోవడంతో ఈ విధ్వంసం మాటున అంతర్యం ఏమిటి అనేది ప్రకృతి ప్రేమికులలో అనుమానం నెలకొంది. ఈ కలప ఎటు తరలుతుంది అనే అనుమానము లేకపోలేదు. ఈ ప్రకృతి విధ్వంసానికి బాధ్యులు ఎవరు, కనీసం నీళ్ల లేకుండా నాటిన ఈ చెట్ల మొట్ల కు చిగురులు వస్తాయా, ఇవి నాటుకుంటాయా, ఈ రోడ్డు విస్తరణ పనులపై పర్యవేక్షణ కొరబడిందా, ఈ రోడ్డు విస్తరణ పనులలో ఇంత విధ్వంసం చోటు చేసుకుంటున్న సంబంధిత శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారా, అదే క్రమంలో సమస్త జీవరాశులకు ప్రాణం పోసే చెట్లని కాపాడాల్సిన వారే కాలయములయ్యారా అని విస్తుబోతున్న ప్రకృతి ప్రేమికులు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు,అటవీ శాఖ సిఎఫ్ కు, పిసిసిఎఫ్ కు ఫిర్యాదు చేయటానికి సమాయత్తం అవుతున్నట్లు సమాచారం.

# ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎం.డి. జహీరుద్దీన్

**ములకలపల్లి, మే 14 ప్రభాతవార్త :**
ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎం.డి. జహీరుద్దీన్ నియమితులయ్యారు. పార్టీ ఉన్నతాధికారులు, నియోజకవర్గ నాయకత్వం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. జహీరుద్దీన్ నియామకంతో మండల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహీరుద్దీన్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నియోజకవర్గ నాయకత్వానికి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రధాన రహదారి ఇరువైపులా వాహనాలు పార్కింగ్

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**- తీవ్రంగా ఖండించిన సర్పంచ్ బోడ బాలు నాయక్**



**టేకులపల్లి మే 14 ప్రభాతవార్త:**
టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సర్పంచ్ బోడ బాలు నాయక్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. టేకులపల్లి భారత్ పెట్రోల్ బంక్ నుండి గోలియతండ హెచ్.పి. పెట్రోల్ బంక్ (సేవాలాల్ గుడి) వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ వాహనాలను నిలపడంపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత 20 రోజుల్లో ఈ మార్గంలో 10 ప్రమాదాలో రెండు ప్రాణాలు, రెండు బర్రె ప్రాణాలు కోల్పోవడం జరగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. గత వారం జరిగిన ప్రమాదాల్లో రెండు బర్రెలు మృతి చెందగా, ఇదే రహదారిపై జరిగిన ప్రమాదంలో హోల్‌సేల్ వ్యాపారి రాయల రాజేష్ మృత్యువాత, నిన్న రాత్రి మూడు నాగేష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ పడటం పట్ల సర్పంచ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన నిలుపుతున్న భారీ వాహనాల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఈ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిపితే యజమానులకు భారీ జరిమానా విధించబడుతుంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో మరియు పోలీస్ శాఖ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. వాహనదారులు, డ్రైవర్లు ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే అధికారులు సహకారం సలహాలతో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న ఈ బ్లాక్ స్పాట్ వద్ద అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని టేకులపల్లి మండల ప్రజలు మరియు సర్పంచ్ బోడ బాలు నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

## గోవధ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- సిఐ సత్యనారాయణ**




**టేకులపల్లి మే 14 ప్రభాతవార్త:** బక్రీద్ పండగ సందర్భంగా గోవులను వధిస్తే కఠిన చర్యలు తప్పవని పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గోవులను వధించి వాటి ప్రాణాలతో చెలగాటమాడద్దని హిందువులు గోవులను తల్లిగా దేవతగా భావిస్తారని టేకులపల్లి సిఐ సత్యనారాయణ ఎస్సై రాజేందర్ మండల పరిధిలోని హిందూ ముస్లిం సభ్యులతో వెటర్నరీ డాక్టర్ అనిల్ పంచాయతీ సెక్రెటరీ కమిటీ ఏర్పాటు చేసి తెలిపారు.

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రి రాజీనామా చేయాలి : పివైఎల్

**- 17 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంకు పాల్పడిన ఆరోపణలను నివృత్తి చేసుకోవాలి**




**గుండాల మే 14 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో గురువారం జరిగిన విలేకరుల సమావేశం లో ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘంల ఆధ్వర్యంలో. ప్రగతిశీల యువజన సంఘం శిల్పి జిల్లా అధ్యక్షులుపూనెం మంగయ్య. ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు మండల నాయకులు ఆగబోయిన త్రివేణిలు మాట్లాడుతూ బీజేపీ కరీంనగర్ ఎంపీ కేంద్రం సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భాగీరత్. పై ఫోక్సో కేస్ నమోదైనది 17 ఏళ్ల మైనర్ అమ్మాయిపై అత్యాచారం చేసిన ఆరోపణలపై నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రాజీనామా చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. కుమారుడు బండి భగీరత్ లీలలు, అరాచకాలు గతంలో ఎన్నో ఆధారాలతో బయటకు వచ్చాయని ఆరోపించారు. కొడుకు ను కాపాడే ప్రయత్నం సంజయ్ చేస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం సాచివేత, దాటవేత ధోరణి అనుసరిస్తున్నద నీ బండి సాయి భగీరత్ పై పోక్సో నమోదు చేసిన ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. బండి భగీరథ అరాచకాలు, లైంగిక ఆరోపణల అన్నింటిపై విచారించాలని కొడుకు ను రక్షించే ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్ రాజీనామా చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం , పోలీస్ లు కేసును మార్చే వైఖరి మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో. ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ అధ్యక్షులు వుకే శ్రావణ్. మండల కార్యదర్శి కల్తీ సుదర్శన్. నాయకులు పూనెం చలపతిరావు. ఆగబోయిన జగ్గారావు. పూనెం బాబురావు. ఈసం వసంతరావు. పూనెం ప్రభాకర్. ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు మండల నాయకులు.వుకే వరలక్ష్మి.పూనెం పుష్పాలతో.అరె రాంబాబు.వగబోయిన సుశీల.పూనెం స్వాన. వుకే భద్రమ్మ.మోకళ్ళ సుమలత ఈసం సారక్క. మోకాళ్ళ స్వాతి.వుకే రామక్క.

## బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని బీఎస్పీ డిమాండ్



**పాల్వంచ టౌన్,మే 14,ప్రభాతవార్త :**
పాల్వంచ పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థ పూలే మాట్లాడుతూ,మైనర్ బాలికపై లైంగిక వేధింపులు,అత్యాచారయత్నానికి సంబంధించిన కేసులో బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయి వారం రోజులు గడిచినా ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు భయపడి బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం చెబుతున్న మాటలు అబద్ధాలని విమర్శించారు.చట్టాలు ఉన్నత వర్గాల వారికి ఒకలా,పేద సామాన్య ప్రజలకు మరోలా అమలు చేస్తున్నారని ఆరోపిస్తూ,ఇప్పటికైనా బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మంతెన రవి,జిల్లా కార్యదర్శి అబ్దుల్ హమీద్, నియోజకవర్గ కోశాధికారి పసుపులేటి రామ్ చందర్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు కాల్వ ప్రవీణ్,ఎండి ఖాజా, జంగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఇల్లందు కాంగ్రెస్ కమిటీ ఎంపిక

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య మార్క్**

**- పట్టణ అధ్యక్షుడిగా భోళ్ల సూర్యం**

**- మండల పగ్గాలు రాం మహేష్‌కు**

**ఇల్లందు, మే 14, ప్రభాతవార్త:**





ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను ప్రకటిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నల సిఫార్సుల మేరకు ఈ నియామకాలు జరిగాయి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భోళ్ల సూర్యం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల రాం మహేష్ (రాము) లను నియమించారు.

**- నమ్మకానికి దక్కిన గౌరవం**

కొత్తగా నియమితులైన ఇరువురు నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆది నుండి అత్యంత నమ్మకస్తులైన ప్రధాన అనుచరులుగా గుర్తింపు పొందారు. కనకయ్య జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయం నుండి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కనకయ్య ఘనవిజయం సాధించడంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. తన వెంట నడిచే కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు ఇస్తానని నమ్మకాన్ని ఎమ్మెల్యే కనకయ్య ఈ నియామకాల ద్వారా మరోసారి నిలబెట్టుకున్నారు.

**- సమర్థులైన నేతలు**

మండల రాం మహేష్ (రాము) మాజీ వైస్ ఎంపీపీగా అనుభవం ఉన్న రాము, గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు వార్డు కౌన్సిలర్ల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. భోళ్ల సూర్యం పార్టీ కేడర్‌లో మంచి పట్టున్న సూర్యం, పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం క్షేత్రస్థాయిలో పనిచేశారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న మరియు ఎమ్మెల్యే కోరం కనకయ్యలకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే సూచనలతో రానున్న రోజుల్లో పార్టీని నియోజకవర్గంలో మరింత తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## అటవీ ఉత్పత్తులను జిసిసి కేంద్రాల్లోనే విక్రయించాలి

**- జిసిసి ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ ఎం భూషయ్య**

**గుండాల, మే 14 ప్రభాతవార్త:** అటవీ ఉత్పత్తులను జిసిసి కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని, ప్రైవేటు దళారులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని జిసిసి ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ ఎం భూషయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ ద్వారా కిలో ముష్టి గింజలు రూ.75, కుంకుళ్ళు రూ.40, ఇప్ప పూలు రూ.30, ఇప్ప పలుకు రూ. 29, కరక్కాయ రూ.15, కానుగ కాయ రూ.10, కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పపువ్వు సేకరణ సీజన్ కావడంతో ప్రైవేటు దళారులు గ్రామాలలో మాయమాటలతో వస్తున్నారని వారిని నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఇప్పపువ్వును జిసిసి కేంద్రాలలోనే విక్రయించాలని కోరారు. కావున గ్రామాలలోని ఉత్పత్తుల సేకరణ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉద్యానవన కళాశాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల

### మంత్రి తుమ్మల కు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కారం

### పేట అభివ ద్ధికి జీవితాంతం కట్టుబడి ఉంటా: మంత్రి తుమ్మల

అశ్వారావుపేట రూరల్, మే 14 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో నూతనంగా నిర్మించిన ఉద్యానవన కళాశాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ప్రారంభించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదిహేను జిల్లాలకు చెందిన ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతులు మంత్రికి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రత్యేక డిజిటల్ ప్రదర్శన రూపంలో సభలో ప్రదర్శించారు. ఆయన ప్రజా జీవితం, రైతు సంక్షేమం కోసం చేసిన పోరాటాలు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అభివృద్ధి, విద్యా సంస్థల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను వీడియో రూపంలో చూపించగా సభలో పాల్గొన్న రైతులు, ప్రజలు హర్షధ్వానాలతో అభినందించారు. సభలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భావోద్వేగానికి లోనయ్యారు. “గత 50 సంవత్సరాలుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా నన్ను రాజకీయంగా నడిపించిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల ఆశీస్సులు లేకపోతే నేను ఈ స్థాయికి చేరుకునే వాడిని కాదు. జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటాను” అని అన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజల ప్రేమ, ఆదరణ శాశ్వతమని పేర్కొన్నారు. అభివృద్ధే తన రాజకీయ జీవిత ధ్యేయమని స్పష్టం చేసిన మంత్రి, ఒకప్పుడు సైకిల్ కూడా వెళ్లలేని రహదారులపై నేడు ఆధునిక వాహనాలు తిరుగుతున్నాయంటే అది ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సాగునీరు, రహదారులు, విద్య, వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువ కావడం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జీఓ నెంబర్3 కీలకపాత్ర పోషించిందని, ఆ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. గిరిజన యువత చదువులో, ఉపాధిలో ముందుకు రావాలని కోరారు. అశ్వారావుపేట ప్రాంత వ్యవసాయ సామర్థ్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రి, “భారతదేశంలో ఎక్కడ పండే పంట అయినా అశ్వారావుపేటలో పండుతుంది. ఇక్కడి నేల ఎంతో సారవంతమైనది. రైతులు కష్టపడే స్వభావం కలిగిన వారు” అని కొనియాడారు. రైతుల ఆదాయం పెంచడం కోసం శాస్త్రీయ వ్యవసాయం, ఉద్యానవన పంటల సాగు, మార్కెట్ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరిస్తూ, యువతకు ఆధునిక వ్యవసాయ విద్య అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కళాశాలలో పరిశోధనలు, ప్రాక్టికల్ శిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు ఉపయోగపడే కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రపంచ మార్కెట్లో ఏ పంటకు అధిక డిమాండ్ ఉంటే రైతులు ఆ పంటను సాగు చేయాలని మంత్రి సూచించారు. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తే రైతులు ఆర్థికంగా మరింత బలపడతారని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రాంతాన్ని వ్యవసాయ రంగంలో ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, ఉద్యానవన కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత భవిష్యత్తును మార్చే కీలక అడుగని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ ఫెడ్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, గిరిజన నాయకులు, వివిధ గ్రామాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## కావిడగుండ్లలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, మే 14 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ తేజ, శ్రీజన్ మాట్లాడుతూ విశ్వ విద్యాలయం వారు ఇచ్చిన ఆరు ముఖ్యంశాలతో పాటు మాట్లాడుతూ రైతులు విలువ ఆధారిత ఉత్పత్తులను రైతు సహకార సంఘాల ద్వారా విక్రయించుకుంటే మంచి ధరని పొందవచ్చని, రైతు కేవలం ఒక వ్యవసాయదారుడిగా కాకుండా ఒక వాటాదారుడిగా ఆలోచించాలని చెప్పారు. సేంద్రీయ ధృవీకరణ, డ్రిప్ ఇరిగేషన్, నీటి కుంటల ఏర్పాటు, తక్కువ నీటి తో పండే ఉద్యాన పంటల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాడిస లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిన్నంశెట్టి

అశ్వారావుపేట అర్బన్, మే 14 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చిన్నంశెట్టి సత్యనారాయణ నియామకం కాబడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో అశ్వారావుపేట అధ్యక్షునిగా చిన్నంశెట్టి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంలు తెలిపారు.

## ఓర్సు రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం

తల్లాడ, మే 14, ప్రభాతవార్త

ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన తల్లాడ మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ ఓర్సు రమేష్ కుటుంబానికి ఎలక్ట్రీషియన్ యూనియన్ తరఫున గురువారం రూ. 20,000/-లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ డి. బాలరాజు, తల్లాడ ప్రెసిడెంట్ ఏ. వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరాజ్, నర్సిరెడ్డి, కిషోర్, రమేష్, జయరాజ్, దాసరి శ్రీను, దయాకర్ పాల్గొన్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

దమ్మపేట ,రూరల్ మే 14 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు గురువారం



తనిఖీ చేశారు. సందర్భంగా ధాన్యం శుభ్రపరచుట గురించి, కాంటాల పరిస్థితులను జిసిసి ఇన్చార్జిని పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజుల నుంచి లారీలు రాకపోవడం వల్ల సుమారు 3000 బస్తా ధాన్యం కాంటాలు పెట్టి ఉండటం జరిగిందని జిల్లా అధికారికి తెలియచేశారు. వెంటనే జిల్లా పౌర సరఫరా అధికారితో చర్చించి మూడు లారీలు పంపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అశ్వరావుపేట పి. రవికుమార్, దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పిపిసి సెంటర్ ఇన్చార్జి పోల రావు, ఏఈఓ ఆరేపల్లి సతీష్ రైతులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో బడిబాట

దమ్మపేట రూరల్ మే 14 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా దమ్మపేట పిఎం శ్రీ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కోమళ్ళ చెరువు వద్ద ఉపాధి హామీ చేస్తున్నా వారి వద్దకు వెళ్లి సమావేశాన్ని నిర్వహించారు. వారికి పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణత గురించి, పాఠశాలలో విద్యా విధానం గురించి, విద్యార్థుల నమోదు గురించి వివరించారు. వచ్చే విద్యా



సంవత్సరానికి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరారు. వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ బడుల విశిష్టతను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎస్ శ్రీలత, ఎంఈఓ జగపతి, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### దమ్మపేట కాంగ్రెస్ అధ్యక్షునిగా కక్కిరాల రమేష్ నియామకం

దమ్మపేట, మే 14 ప్రభాతవార్త:

దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా కక్కిరాల రమేష్ నియామకం కాబడ్డారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజా సమస్యలపై పార్టీ తరఫున పోరాటాలను మరింత ఉధృతం చేయడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దమ్మపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కక్కిరాల రమేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీకి దీర్ఘకాలంగా సేవలు అందిస్తూ కార్యకర్తలతో సన్నిహితంగా ఉండే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా కొత్తగా నియమితులైన నాయకులకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామ స్థాయి నుంచి



పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని సూచించారు. జిల్లా ఆర్యవైశ్య కౌన్సిల్ నెంబర్ అయిన కక్కిరాల రమేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియామకం కావడం పట్ల దమ్మపేట ఆర్యవైశ్య సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జూన్ 2 నుండి మరో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు

## ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్

*కారేపల్లి మే 14; ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన లబ్ధిదారులు పెండింగ్ పనులను పూర్తయ్యేలా ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఇతర సిబ్బంది చూడాలని ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారుమండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో మరింత వేగంతో పెంచేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వచ్చే జూన్ 2 నుంచి మరో విడత ఇంద్రమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉండటం వల్ల, ప్రస్తుతం మంజూరై నిర్మాణం జరుగుతున్న జిల్లా నిర్మాణ పనులను మరింత వేగవంతంగా జరిగేలా చూడాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మండల వ్యాప్తంగా 350 ఇళ్లకు పైగా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూర్తయినయన లబ్ధిదారులు తలుపులు



ముందు భాగం సున్నం పూర్తి చేస్తే ఫైనల్ బిల్లు పొందవచ్చు అన్నారు. మంజూరైన లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు కావాలని సూచించారు. స్లాబ్ దశ పూర్తి చేసుకున్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిబంధనలు సడలిస్తూ ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తే ఫైనల్ బిల్లులు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోపు తుది దశ పనులు పూర్తి చేసిన ఇళ్లకు జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీల హాజరు శాతం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 5200 మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారని వాటిని 7500కు పైగా కూలీలు పనిచేసేలా ఈజీఎస్ సిబ్బంది అవగాహన ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈలు నాగేంద్ర, స్వప్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి

*తల్లాడ, మే 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఉపశమనం కొరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు శ్రీనివా సరావు, నాయుడు చిన్న,



అప్పా రావు, కొమ్మనబోయిన పెద్ద అప్పారావు, వేమిరెడ్డి సీతారామిరెడినడ, పోలోజు ఉపేంద్ర, నెల్లూరు అనిల్, రేపాకుల మురళి, శ్రీను, తూము సాయి, నిఖిల్, వేణు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పెండింగ్ గృహాలను పరిశీలించిన ఎంపిడిఓ

*తల్లాడ, మే 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో నిర్మాణం పూర్తవుతున్న ఇందిరమ్మ గృహాలు, ప్రారంభానికి సిద్దంగా ఉన్న గృహాలు, మంజూరై బిల్లులు చెల్లించని గృహాలను ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు పరిశీలించారు. ప్రభుత్వం గృహాలు పూర్తయిన వాటిని ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని, అసంపూర్తిగా ఉన్న గృహాలు, త్వరితగతిన పూర్తయ్యేలా లబ్దిదారులను చైతన్యవంతులను చేయాలని కోరుతున్న నేపథ్యంలో ఎంపిడిఓ గురువారం ఏఈ ఆశా, పంచాయితీ కార్యదర్శి సిద్ధిఖ్ మియాలతో కలిసి పరిశీలించారు. నేటి వరకు ఒక్క బిల్లు కూడా చెల్లించని గృహాల లబ్దిదారుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.



# ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకస్మిక సందర్శన.**


**పెండింగులో ఉన్న పన్ను బకాయిల వసూళ్లతో పంచాయతీల ఆదాయం పెంచాలి.**

**నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు ఉండేలా చూసుకోవాలి.**

**కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి జీ.విజయలక్ష్మి.**

*ఏన్కూరు,మే 14, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం సంబంధిత అధికారులు..సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని క ల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి జీ.విజయలక్ష్మి ్మ అన్నారు.మండల పరిధిలోని బద్రుతండా..నాచారం గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా ఆమె సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయ రికార్డులను పరిశీలించి..గ్రామ పరి సరాల పరిశుభ్రత,మురికి కాలువలు నిర్వహణ,త్రాగునీరు,ఇతర వసతులపై ఆరా తీశారు.గ్రామాలలో పెండింగ్లో ఉన్న పన్ను బకాయిల వసూళ్లతో



పంచాయతీల ఆదాయం పెంచాలని ఆమె అన్నారు.సర్పంచులు,పాలకవర్గ స భ్యులతో గ్రామపంచాయతీల కార్యదర్శులు,సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా చూసుకోవాలని ఆమె అన్నారు.గ్రామాల అభివృద్ధి,ప్రజారోగ్యంపై బాధ్యత ప్రభుత్వ అధికారులపైననే ఉందన్న విషయాన్ని గుర్తుంచుకొని పనులు చేయాలని ఆమె అన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు అంతా సమయపా లన పాటించాలని..పన్నుల వసూళ్లలో నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.గ్రామాలలోని సమస్య లపై అధికారులు..సిబ్బంది..ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేయాలని అధికారులుగా అత్యుఉత్సా హానికి పోకుం డా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె అన్నారు.ప్రజల ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని ఆమె సూచించారు.నిరక్ష ్యం వహించే పంచాయతీ కార్యదర్శులు,సిబ్బందిపై శాఖపరమైన చర్యలు ఉంటా యని జాగ్రత్తగా పనులు చేసుకోవాలని ఆమె అన్నారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ మరియు ఇందిరమ్మ ఇల్లుల పురోగతిపై గ్రామపంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడము జరిగిందన్నారు.అదే విధంగా గ్రామాలలోని నర్స రీలను పరిశీలించారు.నర్స రీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్క ల పెంపకం ఉండేలా చూసుకోవాలని ఆమె అన్నారు. పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని నర్స రీలలో మొ క్కలు ఎండిపోకుండా ప్రతిరోజు నీరు పెట్టాలని ఆమె సూచించారు.నర్స రీల నిర్వహణలో నిరక్ష ్యం వహించకుండా నీరు సంరక్షణ అందించాలని ఆమె తెలిపారు.నర్స రీల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమ ంలో ఎంపీఓ జీవీఎస్ నారాయణ,గ్రామపంచా యతీల కార్యదర్శులు, సర్పంచులు,తదితరులు పాల్గొ న్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్ట్ చేయాలి

*తల్లాడ, మే 14, ప్రభాతవార్త*

కేంద్ర హోంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, టియూసిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తల్లాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు షేక్ లాల్‌మియా, డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ బంజి సంజయ్ తన కొడుకు భగీరథ్ అరాచకాలను కప్పి పుచ్చేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయకుండా అధికార రాజకీయాల పట్ల, అమాత్యుల పట్ల ప్రేమను, లొంగుబాటును ప్రదర్శిస్తుందన్నారు. తన కుమారుడి అరాచకాలను, అత్యాచారాలను వెనకేసుకొస్తున్న మంత్రి బండి సంజయ్ బాధ్యత వహించి వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. రమణ, రామకృష్ణ, రాఘవ, మురళి, నరసారావు, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ ముందుచూపు లేక కొనుగోలు కేంద్రాల్లో రైతుల కష్టాలు

**గన్ని సంచులు, లారీలు అందుబాటులో ఉంచాలి**

**తరుగు దోపిడీ ఆపాలి**

**మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి**

**సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

*వైరా టౌన్ మే 14 (ప్రభాతవార్త)*

సిపిఎం వైరా మండల కమిటీ సమావేశం వైరాలోని బోడేపూడి భవన్‌లో కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు



కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు లేకపోవడం, కాటా అయిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేక రైతులు రోజుల తరబడి కల్లాల్లోనే పడిగాపులు కాస్తూ కన్నీళ్లు పెడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యలకు ప్రభుత్వ నిరక్ష ్యమ్లే ప్రధాన కారణమని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు, లారీలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తరుగు పేరుతో రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు కుమ్మక్కై క్వింటా ధాన్యానికి 10 కేజీల వరకు కోత విధిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ తరుగు దోపిడీని వెంటనే నిలిపివేయాలని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించి ప్రచారానికే పరిమితం అయ్యారని, కానీ రైతుల సమస్యల పరిష్కారంపై ఎక్కడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాజోజి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

*వైరా టౌన్ 14 (ప్రభాతవార్త)*

వైరా బస్టాండ్ లో గురువారం ప్రయాణికులకు ఎండ తీవ్రత నేపథ్యంలో రేచర్ల సైదులు భాగ్యలక్ష్మి ్మ దంపతులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పుష్పాల రామారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదులు పెళ్లిరోజు సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఆవరణలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో రేచర్ల వెంకటేష్, జానయ్య ,రేచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి మే 14 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారంనిర్వహించిన నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి ఆలయ పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేషావస్త్రం కప్పిసత్కరించారు.ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య భక్తులతో కలిసి నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామివారిని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్,



సొసైటీ చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రాధికా బాబి, వల్లభనేని పవన్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం..

## - కాకర్లపల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర..

**సత్తుపల్లి మే 14 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యగురువారంసందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కొని ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిరక్ష ్యం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈ సందర్భంగామండిపడ్డారు.కొనుగోళ్ల ప్రారంభమైన 45 రోజుల తర్వాత ఇప్పుడు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ప్రభుత్వం రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కోతలకు ముందే సమీక్షలు నిర్వహించి రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా రైతులను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేననీ సండ్ర గుర్తు చేశారు.ప్రభుత్వం కావాలనే కొనుగోళ్ల ఆలస్యం చేయడంతో రైతులు ప్రైవేట్ మిల్లర్లను ఆశ్రయించి ఆంధ్రప్రదేశ్‌లోని మండపేట, పెద్దాపురం, ప్రాంతాలకు పచ్చి వడ్లు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. మొక్కజొన్న కొనుగోళ్ల చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ.800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.హమాలీలు లేక, బస్తాలు లేక, కొనుగోళ్ల లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు భరోసా, రైతు బీమా అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సండ్ర విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే బస్తాలు, కొనుగోళ్ల జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.సత్తుపల్లి డివిజన్‌లో భారీగా ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోళ్ల సక్రమంగా జరగడం లేదని, ప్రైవేట్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పుడు వైఖరిని విడనాడి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్ బాబు, గంగారం సొసైటీ అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , బీఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు, హరి కృష్ణారెడ్డి, వల్లభనేని పవన్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం...

**సత్తుపల్లి మే 14 ప్రభాతవార్త:**

సత్తుపల్లి జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగో రోజు గురువారం నాడు పేరెంట్స్ టీచర్స్ తో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి ఆధ్వర్యంలో సమావేశంనిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులుపాల్గొనగావిద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులను



క్రమం తప్పకుండా కళాశాలకు పంపించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని అలా పంపితే వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే అవకాశం తమకు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా డిగ్రీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల్ని ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పీర్ సాహెబ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## – తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ

**కల్లూరు, మే 14, ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పథకం కాపాడుకొని కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ కూలీలకు విజ్ఞప్తి చేశారు. కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ 2005లో హోమపక్ష పార్టీల సహకారంతో యూపీఏ వన్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తెచ్చిందని, దీనికి సిపిఐ నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి ప్రాణం పోసిన చట్టమని, ఈ చట్టాన్ని ఉపాధి కూలీలు లక్షలాదిమంది లబ్ధి పొందుతున్నారని ఇట్టి పథకాన్ని నిర్వీర్యం చేసి ఉపాధి కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అట్టి కుట్రలు తిప్పి కొట్టి ఈ పథకాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో ఎంఎంఎస్ పేరుతో రెండు సార్లు ఫోటో తీసే విధానం వల్ల కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని,గడ్డపార తట్ట పారా



మంచినీళ్లు పెస్ట్ సైడ్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు గాయపడిన కూలీలకు లక్ష రూపాయలు చనిపోయిన వారికి పది లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని పెద్ద కోరుకొండ గ్రామంలో పనుల ప్రదేశం నుంచి ఫోటోలు తీసే వరకు మూడు కిలోమీటర్లు కూలీలు రెండుసార్లు నడిచి వెళ్ళవలసి వస్తుందని దీంతో కూలీల ఇబ్బందులు పడుతున్నారని, కూలీలకు ఆటో సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పని చేసిన కూలీలకు వారం వారం చెల్లింపులు చేయాలని, ఇంకా ఈ పథకంలో 35 రోజులు పని చేయని వారికి జాబ్ కార్డు రద్దు చేస్తామని, వారికి భవిష్యత్తులో పని ఉండదని, చట్టం చేశారని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, దాని స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు 15వ తేదీ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేము రాంబాబు, ఉపాధి కూలీలు రాములమ్మ, రాంబాయి, వెంకటమ్మ, సత్యవతి, సావిత్రి, లక్ష్మీ ్మ, వెంకన్న, రాజు, ప్రసన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎండి...


**సత్తుపల్లి మే 14 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి పట్టుదలతో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో అత్యాధునిక టెక్నాలజీతో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాల పనితీరును ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఐఏఎస్ గురువారం సందర్శించారు. మలేషియా దేశ పూర్తి టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభంలో గంటకు 15 టన్నుల సామర్థ్యం తో గానుగ కెపాసిటీతో ప్రారంభమై క్రమేపి గంటకి 60 టన్నుల గానుగ ఆడే కెపాసిటీ తో కొనసాగే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి రైతులకు వినియోగంలోకి తేవాలని ఎండి యాస్మిన్ భాష సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఇట్టిపామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాల్లో జాప్యం జరగకుండా చూడాలని రాష్ట్ర ప్లాంట్స్ అండ్ ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫ్యాక్టరీ ఇన్చార్జి పవన్ కుమార్ లను ఎండి యాస్మిన్ భాష ఆదేశించారు. ఈ పామాయిల్ ఫ్యాక్టరీ ఖమ్మం జిల్లాలోనే తొలి పామాయిల్ ఫ్యాక్టరీగా పామాయిల్ రైతులకు అందుబాటులోకి రానుంది.వీరి వెంట ఆయిల్ ఫెడ్ అధికారిసుధాకర్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ హార్టీకల్చర్, సరోజినీ దేవి, ఖమ్మం డిహెచ్ఎస్ఓమధుసూదన్‌రావు కల్లూరుగూడెం రాంరెడ్డి, రైతులు ఉన్నారు.

# మండల, గ్రామ సమైక్య రికార్డుల తనిఖీలు

**కల్లూరు, మే 14, ప్రభాతవార్త:**



కల్లూరు లో ఉషోదయ మండల సమైక్య కార్యాలయంలో 11 రకాల పుస్తకాలను తనిఖీలు గురువారం నిర్వహణ జరిగింది. సురేష్ రెడ్డి అండ్ అసోసియేట్ వారు ఆధ్వర్యంలో గురువారం తనిఖీలను నిర్వహించారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను బహిర్గత తనిఖీలు లావాదేవీలలో భాగంగా మండల గ్రామ సమైక్య పుస్తకాలను పరిశీలించి లాభాలను నష్టాలను పరిశీలించి, పలు సలహాలు, సూచనలను మండల, గ్రామ సమాఖ్యలు వారికి సూచించారు. నగదు పుస్తకం తీర్మానాలు పుస్తకం, చెక్కు రిజిస్టర్ సాధారణ లావాదేవీల పుస్తకం, పొదుపు అప్పు పుస్తకం, రశీదులు ఓచర్లు, లావాదేవీలు డీసీబీ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్ కంపెనీ వి.విష్ణు జిల్లా తనిఖీ అధికారి జనార్ధన్ తో పాటు ఏపిఎం అశోక రాణి , సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించండి

### మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల పిలుపు

*నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:*

మహిళల హక్కుల పరిరక్షణ కోసం, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని భారత మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు మహిళా సమాఖ్య నాయకురాలు మారిశెట్టి విజయదుర్గ అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య మండల మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి భారత మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల మాట్లాడుతూ కేంద్రం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని ధ్వజమెత్తారు. మహిళా సాధికారత కేవలం ప్రసంగాలకే పరిమితమైందని ఆమె విమర్శించారు. మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి నళిని రాణి మాట్లాడుతూ అమరజీవి కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని చెప్పారు. అనంతరం, నేలకొండపల్లి మండల మహిళా సమాఖ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల మహిళా సమాఖ్య కార్యదర్శి గా కర్నాటి నళినిరాణి, అధ్యక్షురాలుగా బుర్ర విజయమ్మ, సహాయ కార్యదర్శి కుంచం రాంబాయి, ఉపాధ్యక్షులు మారిశెట్టి విజయదుర్గ, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి మమ తో పాటు మరో 15 మందితో కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్‌పాల్గొన్నారు.



# పదవి లేకున్నా ప్రజల వెంటే కందాళ

### ఒకేరోజు ఐదు గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి

*తిరుమలాయపాలెం, మే 14 (ప్రభాత వార్త):*

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఐదు గ్రామాల్లో జరిగిన శుభ, అశుభ కార్యక్రమాల్లో పాల్గొని స్థానికులను పరామర్శించారు. బాలాజీనగర్ తండలో జరిగిన ద్వంద్వ వివాహ రిసెప్షన్‌లో ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. భూక్య బాలు (లేటు)పార్వతి కుమార్తె నాగమణిసంజిత్ కుమార్, భూక్య వీరన్నఅచ్చమ్మ కుమార్తె మోనికనాగరాజు జంటలను ఆశీర్వదించారు. తండవాసులతో మాట్లాడారు. ఏలువారి గూడెంలో తాటి వీరారెడ్డి సతీమణి తాటి కలమ్మ చిన్నకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గ్రామస్తులు కందాళ సేవలను గుర్తుచేసుకున్నారు. చంద్రుతండలో రవీందర్ తేజస్విని, నరసింహఅనూషల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను దీవించారు. తండ ప్రజలతో మమేకమయ్యారు. సుబ్లేడు క్రాస్ రోడ్‌లోని ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్‌లో మాగి ఉపేంద్రవెంకన్నల కుమార్తె శిరీష రంజిత్ కుమార్ ల రిసెప్షన్‌కు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లావత్ తండలో ఇస్లావత్ లలితసక్రాం నాయక్ ల కుమార్తె జయలక్ష్మి ్మనవీన్ ల రిసెప్షన్‌లో పాల్గొని నూతన జంటకు మంగళాశీస్సులు అందించారు. ఉపేందర్ రెడ్డి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, కార్యదర్శి, దేవరం దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు, ఆర్మీ రవి, విక్రమ్ రెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి, సందీప్ రెడ్డి, సంకీర్తన రెడ్డి, మంచ నాయక్, శంకర్ నాయక్, పల్లి వినోద్, చామకూరి రాజు, మాగి వెంకన్న, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.







# ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధన

*నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధన జరుగుతుందని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. రాయగూడెం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. ఇంటింటికి



తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రభుత్వం అందించే పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నారని అన్నారు. మధ్యాహ్నం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అనేక కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రవేట్ మోజులో పడి విద్యార్థుల జీవితాలను నాశనం చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్ కుమార్, కమిటి చైర్మన్ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.నాగేశ్వరరావు, ఉషశ్రీ, శారధ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# రవాణా సమస్య రెండు రోజుల్లో అధిగమిస్తాం..

### రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి

*కూసుమంచి, మే 14 (ప్రభాతవార్త ) :*

ధాన్యం రవాణా సమస్యను రెండు మూడు రోజుల్లో అధిగమిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ జిల్లా మండల అధికారులతో కలిసి గురువారం ఆయన సందర్శించి రైతులతో కొనుగోలు గురించిన వివరాలు తెలుసుకున్నారు. రవాణా సమస్యను 2,3 రోజులలో అధిగమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, పిఎసిఎస్ చేగొమ్మ సెక్రటరీ రామక్రిష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, జానీ, రవి కుమార్ రైతులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

### జిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, మే 14 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లుజిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వారోత్సవాల భాగంగా గురువారం నేలకొండపల్లి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా బడిబాట,



మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సింగారెడ్డి పాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు జరిగిన మెగా బడిబాట, పేరెంట్స్ కమిటీ సమావేశానికిజిల్లా కమ్యూనిటీ మొబలైజింగ్ ఆఫీసర్ సీఎంవో ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన బాధ్యతలను ఆయన వివరించి చెప్పారు. మెగా బడిబాట ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, స్థానిక గ్రామ ఉప సర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రత్న కుమారి, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీట్ లీకేజీపై భగ్గుమన్న తిరుమలాయపాలెం

### ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

*తిరుమలాయపాలెం, మే 14 ప్రభాతవార్త :*

నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక గురువారం రోడ్డెక్కింది. బాధ్యులను వెంటనే శిక్షి ంచాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టింది. ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ నాయకత్వంలో కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం సమర్పించారు. మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాల వల్ల దేశవ్యాప్తంగా 28 లక్షల మంది, తెలంగాణలో 70 వేల మంది అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. గడిచిన 12 ఏళ్లలో 98 సార్లు ప్రశ్నపత్రాలు బయటకు రావడంతో పేద, దళిత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆరోపించారు. ఎన్టీఏ పనితీరుపై విద్యార్థి లోకం మండిపడుతోందని, విద్యా వ్యవస్థలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలు కల్పించాలని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యకు వెంటనే పరిష్కారం చూపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ వెన్నెబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ మోహన్, బీఎస్పీ మండల నాయకులు కొమ్ము పూలే, కాంగ్రెస్ నాయకులు భాజ సత్యనారాయణ, పులకాని సంజీవరెడ్డి, మందుల వెంకన్న, సీపీఎం మండల నాయకులు షేక్ ఇమామ్, లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్లు

**13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా నియామకం...**

**భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు**

**త్వరలో జారీ అయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకాలకు నోటిఫికేషన్**

**శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు**







**కొత్తగూడెం, మే 14 ప్రభాతవార్త:**

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. !!మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజ మాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (ట్రైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదల య్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లుల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు




**కల్లూరు, మే 14, ప్రభాతవార్త**

దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. కల్లూరు లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 13వ తేదీ సాయంత్రం సమాచారం మేరకు కల్లూరు శివారులో మధిర రోడ్డులో సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా గొలుసు యేసు బాబు, చేవూరు ఆదినారాయణ, తుమ్మల మురళి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. వీరిది ఆంధ్రప్రదేశ్ మైలవరం మండలం ఓబులపాలెం ఎర్రగుంటపాడు గ్రామం వేంసూరు మండలం. వీరు గతంలో పలు దొంగతనాలలో దొంగతనాలు చేసి అనుభవించి వచ్చారని పేర్కొన్నారు. వీరందరూ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన డి హరిత సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రబాబు, సత్యనారాయణ, నరసింహారావు లను ఎసిపి వసుంధర యాదవ్ సిఐ ముత్తు లింగయ్య లు అభినందించారు.



# ప్రతిగింజ మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు**

**హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**కూసుమంచి, మే14 (ప్రభాతవార్త )**

రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ద్వారా శ్రీ లక్షి ్మ గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షి స్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జీ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రయోజనమే ఇందిరమ్మ రాజ్యం

## గడపగడపకు ప్రభుత్వ పథకాలపై ప్రచారం

## జెండా పట్టిన ప్రతి నేతకు లో సముచిత స్థానం

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి

కారేపల్లి మే 14 ప్రభాతవార్త:

అన్ని వర్గాల ప్రయోజనమే ఇందిరమ్మ రాజ్యం లక్ష ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. ఖమ్మం డీసీసీ కార్యాలయంలో గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్త లు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకున్న వారంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత పాలకులు విస్మరించిన పేదింటికలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం తీరుస్తున్నధని, మొదటి విడత మంజూరైన ఇళ్లన్నీ గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని పేదలు కట్టుకున్న ఆ ఇళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రెండో విడత కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని, అర్హులైన పేదలందరికీ దశలవారీ గా ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి, మంత్రివర్గం ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి రైతులకు మేలుచేసే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని, మహిళలకు ఉచిత బస్సు పథకంతో పాటు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తూ మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు లను మంజూరు చేయడంతో పాటు వారందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదలందరూ సన్న బియ్యం తో భోజనం చేసేలా చేపట్టిన కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతీ కార్యకర్తను పార్టీ నాయకత్వం గుర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను కూడా కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అసమర్ధ విధానంతో నీట్ పరీక్షను రద్దు చేయడం వల్ల విద్యార్థులు ఎంతగానో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ రద్దు చేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు.



# యూరియా వాడకం తగ్గించి..సేంద్రీయ సాగు చేపట్టాలి.

## తూతక్కలింగన్నపేట గ్రామంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం.


## సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం.

## వరిలో పంట అవశేషాలను తగుల పెట్టొద్దు.

## వైరా కే.వీ.కే. శాస్త్రవేత్త పణిశ్రీ.

ఏన్కూరు,మే 14, ప్రభాతవార్త :

రైతులు పంటల సమయంలో యూరియా వాడకం తగ్గించి..సేంద్రియ సాగు చేపట్టాలని వైరా కే.వీ.కే.శాస్త్రవేత్త పణి శ్రీ అన్నారు.మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం,వ్యవసాయ శాఖ,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కా ర్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కే.వీ.కె.వైరా శాస్త్రవేత్త పణి శ్రీ హాజం య్యారు.ఈ సందర్భంగా పణి శ్రీ మాట్లాడుతూ..రైతులు యూరియాను సిఫారసుల మేరకు మాత్రమే వినియోగించాలని..రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు.యూరియా వాడకం వల్ల భూమి వాతావరణ కాలుష్యం పెరగడమే కాక పంటలలో తెగుళ్ల వ్యాప్తి చెందుతుందని రైతులకు ఆమె వివరించారు.పంట మార్పిడిని పాటిస్తూ..మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలను సాగు చేయాలని..కొంత భాగంలో అయినా సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టాలని రైతులకు ఆ మె సూచించారు.వ్యవసాయంలో తక్కువ పెట్టుబడులు పెట్టి..అధిక లాభాలు ఎలా గడిచాలనే దానిపై రైతులకు ఆమె వివరించారు.యూరియా వాడకం తగ్గింపు..సమతుల్య ఎరువులు వినియోగం..పంట మార్పిడి..మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాల సాగు..సాగునీరు ఆదా..సేంద్రియ వ్యవసాయం వంటి అంశాల గురించి రైతులకు ఆమె సూచనలు చేశారు.అలాగే నీటి యాజమాన్యం వరిలో పంట అవశేషాలను తగలబెట్టకుండా కలియదున్నే విధానం పై ఆమె రైతులకు అవగాహన కల్పించారు.రైతులు పంట మార్పిడి చేయాలని ఒకే రకమైన పంటను వేయడం వల న పురుగులు..తెగుళ్ల వ్యాప్తి చెందటమే కాకుండా భూమి సారాన్ని కోల్పోతుందని కాబట్టి పంటలలో వైవిధ్యమైన పంటలు పప్పు,దినుసులు చేర్చుకొని పంట మార్పిడి చేసుకోవాలని రైతులకు ఆమె సూచించారు.రైతులు సేంద్రి య వ్యవసాయాన్ని అవలంబించాలని విచ్చల విడిగా రసాయనాలను వాడవద్దని ఆమె తెలిపారు.గ్రామాలలో అందుబాటులో ఉండే ఆవు పేడ మూత్రాన్ని వాడుకొని ఘనామృతం జీవామృతం తదితర సేంద్రియ పదార్థాలు వా డి ప్రకృతిని కాపాడాలని రైతులకు ఆమె సూచించారు.ఎరువులు కేవలం రసాయన ఎరువులే కాకుండా సేంద్రియ ఎరువులతో పాటు సమతుల్యమైనటువంటి ఎరువులను వాడినట్లయితే భూమి ఆరోగ్యాన్ని కాపాడచ్చని రైతుల కు ఆమె తెలిపారు.అలాగే సాగునీటిని వృధా చేయొద్దని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు.రైతులంతా కూడా సుస్థిర వ్యవసాయం చేసిఅధిక దిగుబడులను సాధించాలని రైతులకు ఆమె పిలుపునిచ్చారు.వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు శాస్త్రీయ సాగును ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆమె అన్నారు.అదేవిధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అవుకు. నర్సింహారావు మాట్లాడుతూ..యూరియా బుకింగ్ యాప్ వినియోగం,లోతు దుక్కులు చేయడం వల్ల కలిగే ప్రయో జనాలపై రైతులకు ఆయన వివరించారు. వానాకాలం సీజన్ యూరియా కోసం ప్రతి రైతు తమ మొబైల్ నెంబర్ ను మండల విస్తరణ అధికారుల వద్ద అప్ డేట్ చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పం చాయతీ సర్పంచ్ ప్రవీణ్,ఉప సర్పంచ్ వెంకయ్య,మండల విస్తరణ అధికారి భవ్యశ్రీ, రైతులు,పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఇమ్మడి

కారేపల్లి మే 14 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎన్నో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుందనిజిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిగ్రామంలో నూతనంగా నిర్మించిన రావుల ప్రసాద్ దంపతులు మేకల సంపత్ దంపతుల.ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు బుధవారం జరగగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు పాల్గొని గృహ నిర్మాణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది పేదవారికి సొంత ఇంటి కల నెరవేరుతుంది అని అన్నారు.రానున్న రెండున్నర సంవత్సరాలలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని ఇమ్మడి తిరుపతి రావు అన్నారు ఈ.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీను. టం టం వెంకన్న పాలిక వీరత్యదితరులు పాల్గొన్నారు.



# వరిగడ్డికి నిప్పు..భూసారానికి ముప్పు.

## అవగాహన లేక ఎండుగడ్డికి నిప్పు పెడుతున్న రైతులు.

## కాలుష్యంతో పాటు దిగుబడిలపై తీవ్ర ప్రభావం.

ఏన్కూరు, మే 14, ప్రభాతవార్త :

నేటి ఆధునిక వ్యవసాయ విధానాలలో తక్కువ సమయంలో ప్రతి పని పూర్తి చేయాలనే ఆలోచన రైతులలో పెరు గుతుంది.యంత్రాల వినియోగంతో వ్యవసాయ పనులు వేగంగా సాగుతున్నప్పటికీ..భూమి ఆరోగ్యంపై మాత్రం స రైన శ్రద్ధ కనిపించడం లేదు. ముఖ్యంగా పంట కోతల తర్వాత పొలాలలో మిగిలిన గడ్డిని తగలబెట్టి వెంటనే తదు పరి పంట పనులు ప్రారంభించడం సాధారణంగా మారింది.ఈ తొందరపాటు చర్యల వల్ల భూమిలో ఉండే సూక్ష ్మ జీవులు నశించి..భూసారం క్రమంగా తగ్గిపోతుంది.నేలలో సహజంగా ఉండే పోషకాలు కోల్పోవడంతో భూమి బల హీన పడుతుంది.వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలిపోయిన వరి మోడులు..ఎండు గడ్డిని తొలగించేందుకు రై తులు నిప్పంటించే ఘటనలు రోజు రోజుకి పెరుగుతున్నాయి.భూమిని త్వరగా తదుపరి సాగుకు సిద్ధం చేసుకోవ చ్చనే ఉద్దేశంతో రైతులు ఈ చర్యలకు పాల్పడుతున్న ప్పటికీ..దీనివలన భూసారం దెబ్బతినడంతో పాటు పర్యావ రణ కాలుష్యం పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా భూమిలో పంటలకు మేలు చేసే సూక్ష ్మజీవులు నశించి నేల తన సహజ శక్తిని కోల్పోతుందని అధికారులు పేర్కొంటున్నారు.ప్రస్తుతం దాళ్వా వ రి కోతలు పూర్తి అయిన నేపథ్యంలో అనేక ప్రాంతాలలో పొలాలలో మిగిలిపోయిన ఎండు గడ్డికి రైతులు నిప్పంటి స్తున్నారు.గతంలో కూలీలతో వరి కోతలు నిర్వహించినప్పుడు వరి దుబ్బలను పూర్తిగా కిందవరకు కోయడం వల్ల మిగిలిన వరి మోడులు భూమిలోనే కలియ దున్ని సహజ ఎరువుగా మార్చుకునేవారు.దీంతో భూమి సారవంతం గా మారి పంట దిగుబడులు మెరుగుపడేవి.అయితే కోత యంత్రాలు వినియోగం పెరిగిన తర్వాత పొలాలలోఎక్కు వ మొత్తంలో ఎండు గడ్డి మిగిలిపోవడంతో దానిని కాల్చి వేయడం సాధారణంగా మారింది.దాళ్వా సీజన్ లో సాగు చేసే బొండాల రకం వరిగడ్డిని పశువులు ఎక్కువగా తినకపోవడంతో రైతులు దానిని పశుగ్రాసంగా నిల్వ ఉంచేందు కు ఆసక్తి చూపడం లేదు.అదే సమ యంలో తొలకరిలో పండించే స్వర్ణ రకం వరిగడ్డిని మాత్రం పశుగ్రాసంగా పెద్ద ఎ త్తున నిల్వ చేసుకుంటున్నారు.బొండాల రకం గడ్డి వినియోగం తక్కువగా ఉండటంతో కోతల అనంతరం పొలాల లో పేరుకుపోయిన ఎండు గడ్డిని రైతులు నిప్పంటించి తొలగిస్తున్నారు.వర్షాలు కురిసే సమయా నికి గడ్డి దిబ్బలు పొలాలలో ఉండిపోతే ట్రాక్టర్లతో దమ్ము చేయడానికి ఇబ్బందులు ఎదురవుతాయనే భావన కూడా ఇందుకు ప్రధా న కారణంగా మారింది.అయితే ఈ విధానం వలన భూములోని సేంద్రియ పదార్థాలు. .పంటలకు మేలు చేసే సూక్ష ్మ జీవులు నశించి భూసారం తగ్గిపోతుందని వ్యవసాయ అధికారులు హెచ్చరిస్తున్నారు.అంతే కాకుండా దట్టమైన పొ గతో వాయు కాలుష్యం ఏర్పడటమే కాకుండా..మంటలు వ్యాపించి.. గడ్డి వాములు..విద్యుత్ స్తంభాలు దగ్ధమయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

**ఎండు గడ్డి ఇక వ్యర్థం కాదు..**

రైతులకు అదనపు ఆదాయం.పొలాలలో మిగిలిపోయే ఎండు గడ్డి ఇప్పుడిప్పుడే రైతులకు ఉపయోగకరమైన వనరుగా మారుతుంది.ఇటీవల అందుబాటులోకి వచ్చిన స్ట్రా బేలర్ యంత్రాల సాయంతో పొలాలలో చె ల్లా చెదురుగా ఉన్న గడ్డిని సులభంగా మోపులుగా సేకరించే అవకాశం ఏర్పడింది.ఇలా సేకరించిన గడ్డిని పశుగ్రాసంగా వినియోగించుకోవడంతో పాటు అ మ్మకాల ద్వారా అదనపు ఆదాయం కూడా పొందే పరిస్థితి వచ్చింది.అలాగే పొలాలలో మిగిలిన వరిగడ్డిని కాల్చే య కుండా దున్ని మట్టిలో కలిపితే భూసారం పెరిగి భూమి సారవంతంగా మారుతుంది.గడ్డిని కాంపోస్టు ఎరువు గా తయారు చేసుకోవడంతో పాటు పుట్టగొడుగుల పెంపకంలో కూడా వినియోగిస్తున్నారు.మరోవైపు ప్రస్తుతం కొ న్ని ప్రైవేట్ సంస్థలు ఎండు గడ్డిని సేకరించి ప్యాకింగ్ మెటీరియల్,బోర్డులు, ప్లేట్లు,బయో ఇంధనాల్, వంటి ఉత్ప త్తుల తయారీలో ఉపయోగిస్తున్నాయి.ఇలా ఎన్నో విధాలుగా ఉపయోగపడే గడ్డిని తగలబెట్టడం వల్ల రైతుకే నష్టం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.పంట పొలాలలో మిగిలే గడ్డిని సద్వినియోగం చేసు కుంటే భూమికి మేలు..రైతుకు లాభం అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**గడ్డిని కాల్చితే భూమి హీనమే.**

**కోసూరి కమలాకర్ మండల విస్తరణ అధికారి బురద రాఘవపురం.**

పొలాలలో ఉన్న గడ్డిని తగలబెట్టడం రైతులు మానుకోవాలి.గడ్డిని కాల్చడం వలన భూమిలో ఉండే మంచి సూక్ష ్మ జీవులు చనిపోయి భూసారం తగ్గిపోతుంది.పొలాలలో ఉండే సహజ శక్తి క్రమముగా తగ్గి..భూమి గట్టిపడే పరిస్థితి ఏర్పడుతుంది.అదే గడ్డిని దున్ని మట్టిలో కలిపితే భూమికి మంచి ఎరువులా ఉపయోగపడుతుంది. భూమిలో తే మ నిల్వ ఉండడంతోపాటు పంటలకు అవసరమైన పోషకాలు సహజంగానే అందుతాయి. గడ్డిని కాల్చకుండా ద మ్ము చేస్తే భూమి బలంగా మారి భవిష్యత్తు పంటలకు కూడా మేలు జరుగుతుంది.గడ్డిని తగల బెట్టడం వలన ప ర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని రైతులు గుర్తించాలి.

